# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | శనివారం | 12-04-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక: 43 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## కుప్పకూలిన అమెరికా స్టాక్ మార్కెట్

అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి బాధ్యతలు చేపట్టాక డొనాల్డ్ ట్రంప్ విప్లవాత్మకమైన చర్యలతో ముందుకుపోతున్నారు. అమెరికా ఎగుమతులపై సుంకాలు విధించే దేశాలపై ప్రతీకార సుంకాలు విధిస్తూ టారిఫ్ సవరణలకు తెరలేపారు. ఈ మార్పులు ప్రపంచవ్యాప్తంగా స్టాక్ మార్కెట్లను ప్రభావితం చేస్తున్నాయి. తాజాగా నెలకొన్న అనిశ్చితితో అమెరికా మార్కెట్లు సోమవారం నాడు కుప్పకూలాయి.



## చెన్నై ఘోర పరాజయం...

**- చెన్నైలోని ఎంఎ చిదంబరం స్టేడియంలో మ్యాచ్ - తొలుత 20 ఓవర్లలో 9 వికెట్లకు 103 పరుగులు చేసిన సీఎస్కే - 10.1 ఓవర్లలోనే కొట్టేసిన కేకేఆర్- భారీ సిక్సులతో హడలెత్తించిన డికాక్, నరైన్**

ఏప్రిల్11,(నిజం చెపుతాం) సొంతగడ్డపై చెన్నై సూపర్ కింగ్స్ జట్టు ఘోర పరాజయం ఎదుర్కొంది. చెన్నైలోని ఎంఎ చిదంబరం స్టేడియంలో జరిగిన ఐపీఎల్ మ్యాచ్ లో సీఎస్కే జట్టు కేకేఆర్ చేతిలో 8 వికెట్ల తేడాతో చిత్తుగా ఓడింది. మొదట చెన్నై జట్టును 20 ఓవర్లలో 103-9 స్కోరుకే పరిమితం చేసిన కేకేఆర్... 104 పరుగుల సింపుల్ టార్గెట్ ను 10.1 ఓవర్లలోనే ఛేదించింది. ఈ క్రమంలో 2 వికెట్లు కోల్పోయి 107 పరుగులు చేసింది. క్వింటన్ డికాక్ 23, సునీల్ నరైన్ 44, కెప్టెన్ అజింక్యా రహానే 20 (నాటౌట్), రింకూ సింగ్ 15 (నాటౌట్) పరుగులు చేశారు. తక్కువ స్కోరు అయినప్పటికీ చెన్నైకి ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా కోల్ కతా నైట్ రైడర్స్ జట్టు తొలి పవర్ ప్లేలోనే 71 పరుగులు చేసింది. ఓపెనర్ క్వింటన్ డికాక్ 3 సిక్సులు కొట్టగా... మరో ఓపెనర్ సునీల్ నరైన్ 2 ఫోర్లు, 5 సిక్సులతో బెంబేలెత్తించాడు. చెన్నై బౌలర్లలో అన్షుల్ కాంభోజ్ 1, నూర్ అహ్మద్ 1 వికెట్ తీశారు.

## ప్రతిపక్షాలకు కుటుంబ... ప్రయోజనాలే ముఖ్యం

### వారణాసిలో పలు అభివృద్ధి పనులకు మోడీ శ్రీకారం

- 2036 ఒలంపిక్స్ కోసం భారతయత్నం
- విపక్షాలది కుటుంబ రాజకీయం
- వారికి అభివృద్ధి కన్నా స్వప్రయోజనాలే ముఖ్యం
- ఇటీవలి అత్యాచార ఘటనపై అధికారులతో ఆరా



**భారత్ అభివృద్ధి, వారసత్వం అనే రెండింటితో ముందుకువెళ్తోందని ప్రధాని మోడీ అన్నారు. 2036లో నిర్వహించనున్న ఒలింపిక్స్ భారత్. ఆతిథ్యం ఇవ్వాలని అనుకుంటుందని... అందుకు అనుమతి తీసుకోవడానికి అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపాడు.**

వారణాసి,ఏప్రిల్11,(నిజం చెపుతాం) ప్రధాని నరేంద్ర మోదీ ప్రతిపక్షాలపై విరుచుకుపడ్డారు. ప్రతిపక్ష పార్టీలు అధికార కాంక్షతో కుటుంబ ప్రయోజనాలపై మాత్రమే దృష్టి సారిస్తున్నాయని విమర్శించారు. కానీ తమ పార్టీ ఎటువంటి పదవీ కాంక్ష లేకుండా సమ్మిళిత అభివృద్ధి ఇతివృత్తంగా ముందుకుసాగుతోందని అన్నారు. ఎన్డీఏ కూటమి నేతలంతా ప్రతి ఒక్క పౌరుడి అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నారని పేర్కొన్నారు. పులే దంపతులను ఆదర్శంగా తీసుకొని తాము మహిళల విద్య, అభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు. ఉత్తరప్రదేశ్లోని వారణాసిలో రూ.3,880 కోట్ల విలువైన 44 ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన ప్రధాని అక్కడి వారినుద్దేశించి ప్రసంగించారు. వారణాసి అత్యాచార ఘటనపై మోదీ ఆరా ప్రతిపక్షాలు 'పరివార్ కా సాథ్ పరివార్ కా వికాస్' (కుటుంబంతో కలిసి కుటుంబం కోసం) అనే విధానాన్ని అనుసరిస్తాయని ప్రధాని పేర్కొన్నారు. కానీ దానికి విరుద్ధంగా తామెప్పుడూ 'సబ్కా సాథ్, సబ్కా వికాస్' (అందరితో కలిసి అందరి కోసం) నినాదంతో ముందుకువెళ్తామన్నారు. ప్రస్తుతం ప్రారంభించిన ప్రాజెక్టుల్లో కూడా గ్రామీణాభివృద్ధికి పెద్దపీట వేశామని అన్నారు.



## తమిళనాడులో బీజేపీ- అన్నాడీఎంకే పొత్తు..

- అసెంబ్లీ ఎన్నికల్లో కలిసి పోటీ చేస్తామని వెల్లడి
- పళనిస్వామి సారథ్యంలో ఎన్నికలకు వెళతామన్న అమిత్ షా
- పొత్తు కోసం ఎలాంటి షరతులు, డిమాండ్లు పెట్టలేదని స్పష్టీకరణ

తమిళనాడులో అన్నాడీఎంకే, బీజేపీ పొత్తు ఖరారు అయింది. వచ్చే ఏడాది జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఈ రెండు పార్టీలు కలిసి పోటీ చేయనున్నాయి. ఈ మేరకు కేంద్ర మంత్రి అమిత్ షా అధికారిక ప్రకటన చేశారు. పళనిస్వామి నాయకత్వంలోనే అన్నాడీఎంకే ఎన్నికలకు వెళుతుందని ఆయన స్పష్టం చేశారు. అన్నాడీఎంకే అధినేత పళనిస్వామి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలైతో కలిసి చెన్నైలో అమిత్ షా విలేకరుల సమావేశం నిర్వహించారు. 1998లో అప్పటి ముఖ్యమంత్రి జయలలిత నేతృత్వంలో బీజేపీ, అన్నాడీఎంకే కూటమిగా ఏర్పడి లోక్సభ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన విషయాన్నిఆయన గుర్తు చేశారు. ఈ పొత్తు కోసం అన్నాడీఎంకే ఎలాంటి షరతులు, డిమాండ్లు పెట్టలేదని అమిత్ షా తెలిపారు. అన్నాడీఎంకే అంతర్గత వ్యవహారాల్లో బీజేపీ జోక్యం చేసుకోదని స్పష్టం చేశారు. ఈ పొత్తు రెండు పార్టీలకు లాభదాయకమని ఆయన అభిప్రాయపడ్డారు. సీట్ల కేటాయింపు వంటి అంశాలను త్వరలో నిర్ణయిస్తామని వెల్లడించారు.

## రీజినల్ రింగ్ రోడ్డు పూర్తయ్యేలోపు మూసీ ప్రక్షాళన చేయాలి

**- మూసీ పునరుజ్జీవంపై అధికారులకు రేవంత్ రెడ్డి ఆదేశాలు**
**- బంజారాహిల్స్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో సీఎం సమీక్ష**
**- హాజరైన ప్రభుత్వ సలహాదారులు, ఉన్నతాధికారులు**

హైదరాబాద్,ఏప్రిల్11,(నిజం చెపుతాం) మూసీ పునరుజ్జీవంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. రీజినల్ రింగ్ రోడ్డు పూర్తయ్యేలోపు మూసీ ప్రక్షాళన పూర్తి చేయాలని అన్నారు. హైదరాబాద్, బంజారాహిల్స్లోని కమాండ్ కంట్రోల్ సెంటర్లో అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, శ్రీనివాసరాజు, పలువురు ఉన్నతాధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఇప్పటివరకు పనులు ఎంత వరకు వచ్చాయనే విషయాన్ని అధికారులను




అడిగి ముఖ్యమంత్రి తెలుసుకున్నారు. ఇంకా మిగిలి ఉన్న పనులపై ఆరా తీశారు. రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణంపై కూడా అధికారులతో సమీక్ష నిర్వహించారు.

## నేడు ఏపీ ఇంటర్ ఫలితాలు విడుదల

**- వెల్లడించిన విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్**
**- ఉయదం 11 గంటలకు ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలు విడుదల**
**- ఈ ఏడాది పరీక్షలకు ఇంటర్ ఫస్టియర్, సెకండ్ ఇయర్ కలిపి 10 లక్షలకుపైగా విద్యార్థులు హాజరు**

అమరావతి,ఏప్రిల్11,(నిజం చెపుతాం) ఏపీ ఇంటర్మీడియట్ ఫలితాలు శనివారం నాడు (ఏప్రిల్ 12న) విడుదల చేస్తున్నట్లు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. ఉయదం 11 గంటలకు ఫలితాలను విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ఒకేసారి ఫస్టియర్, సెకండ్ ఇయర్ ఫలితాలు రిలీజ్ చేస్తామన్నారు. ఫలితాల కోసం ప్రభుత్వ అధికారిక వెబ్సైట్ https://results-bie.ap.gov.inతో పాటు మన మిత్ర నంబర్ 9552300009కు హాయ్ అని సందేశం పంపి తెలుసుకోవచ్చని మంత్రి అన్నారు. కాగా, ఈ ఏడాది ప్రథమ, ద్వితీయ సంవత్సరం కలిపి దాదాపు 10 లక్షలకుపైగా విద్యార్థులు పరీక్షలకు హాజరైన విషయం తెలిసిందే. వీరంతా ఎప్పుడెప్పుడాని ఫలితాల కోసం ఎదురు చూస్తున్నారు.






## ట్రంప్ నిర్ణయంతో దూసుకుపోయిన స్టాక్ మార్కెట్లు

- టారిఫ్ లకు 90 రోజుల పాటు బ్రేక్ వేస్తున్నట్టు ప్రకటించిన ట్రంప్
- 1,310 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్
- 429 పాయింట్లు లాభపడ్డ నిఫ్టీ

దేశీ స్టాక్ మార్కెట్లు ఈరోజు దూసుకుపోయాయి. ప్రపంచ దేశాలపై విధించిన టారిఫ్ లకు 90 రోజుల పాటు బ్రేక్ వేస్తున్నట్టు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడంతో మన మార్కెట్లు భారీ లాభాల్లో ముగిశాయి. అమెరికా, చైనా మధ్య సుంకాల యుద్ధం కొనసాగుతున్నప్పటికీ... అది మన దేశంపై ఎలాంటి ప్రభావం చూపలేకపోవడం గమనార్హం. ఈరోజు ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 1,310 పాయింట్లు లాభపడి 75,157కి ఎగబాకింది. నిఫ్టీ 429 పాయింట్లు పుంజుకుని 22,828 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ రూ. 86.05 గా ఉంది.




## తక్షణమే ఏపీని నిలువరించాలి

**- గోదావరి నదీ యాజమాన్య బోర్డుకు లేఖ రాసిన తెలంగాణ నీటి పారుదల శాఖ ఈఎన్సీ**
**- పోలవరం ప్రాజెక్టు, తాడిపూడి ఎత్తిపోతలపై టెండర్లు చేపట్టకుండా చూడాలని విజ్ఞప్తి**
**- ఈ నెల 7వ తేదీన జరిగిన సమావేశంలో ఈ అంశాన్ని ప్రస్తావించామని వెల్లడి**

గోదావరి – బనకచర్లపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందుకు వెళ్లకుండా చూడాలని కోరుతూ తెలంగాణ ప్రభుత్వం గోదావరి నదీ యాజమాన్య బోర్డు (జీఆర్ఎంబీ)కు లేఖ రాసింది. ఈ మేరకు తెలంగాణ నీటి పారుదల శాఖ ఈఎన్సీ (ఇంజినీర్ ఇన్ చీఫ్) కార్యాలయం జీఆర్ఎంబీకి లేఖను పంపింది.

## స్వతంత్ర భారత చరిత్రలో సన్నబియ్యం ఇచ్చింది మేమే

**- కేంద్రం సన్నబియ్యం ఇస్తుందనేది అవాస్తవం.. అక్కడి నుంచి వచ్చేది దొడ్డుబియ్యమే**
**- అది కూడా కొందరికే... దుష్ప్రచారాన్ని ప్రజాప్రతినిధులు సమర్థవంతంగా తిప్పికొట్టాలి.**
**- అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు.. ప్రతి ధాన్యం గింజా కొంటాం: మంత్రి ఉత్తమ్**



హైదరాబాద్: దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న నిరుపేదలందరికీ ఉచితంగా సన్నబియ్యం పంపిణీచేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని, స్వతంత్ర భారత చరిత్రలో మొదటిసారి పేదలకు సన్నబియ్యం ఇస్తోంది. కూడా తామేనని రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్రెడ్డి చెప్పారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో సన్నబియ్యం పంపిణీ అవుతాయన్నది అవాస్తవమని, కేంద్రం నుంచి కేవలం దొడ్డు బియ్యం మాత్రమే వస్తాయని, అది కూడా కొందరికే పరిమితమని స్పష్టం చేశారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ల చైర్మన్లతో జలసౌధ నుంచి ఆయన గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ కేంద్రం సరఫరా చేస్తున్న దొడ్డుబియ్యం స్థానంలో రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని పేదలకు సన్నబియ్యం ఇస్తోంది

## నేతన్న పొదుపు పథకం జీవో విడుదల చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు



పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సామల భాస్కర్ సంస్థాన్ నారాయణపురం,ఏప్రిల్11, (నిజం చెపుతాం):పద్మశాలి సంఘం పుట్టపాక ఆధ్వర్యంలో తేది.10/04/2025 న ఇచ్చిన వినతి పత్రం స్వీకరించి,నేతన్న పొదుపు పథకం లో భాగంగా అనుబంధ చేనేత కళాకారునికి 600 రూపాయలు బదులుగా 800 రూపాయలు పొదుపు చేసుకునేందుకు అవకాశం ఇచ్చి జీవో విడుదల చేసినందుకు,అతి త్వరలో చేనేత రుణ విముక్తి కల్పించబోతున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి కి,చేనేత,జౌళి శాఖ మంత్రివర్యుల తుమ్మల నాగేశ్వరరావు కి,ఉమ్మడి జిల్లా మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి రెడ్డి కి,మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి,అనునిత్యం మాకు వెన్నంటి ఉండి ప్రోత్సహిస్తున్న తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం అధ్యక్షులు కమర్తపు మురళి కి,యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు చిక్క వెంకటేశ్వర్లు కి,పద్మశ్రీ చింతకింది మల్లేశంలకుయాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు సామల భాస్కర్,ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## బిఆర్ఎస్ టీషర్టులను విడుదల చేసిన మాజీ ఎమ్మెల్యే గాదర్ కిషోర్ కుమార్



సంస్థాన్ నారాయణపురం,ఏప్రిల్11,(నిజం చెపుతాం):ఏప్రిల్ 27 న వరంగల్ లో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ భారీ బహిరంగ సభ విజయవంతం కావాలని అలాగే కేసీఆర్ మూడోవ సారి ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటూ వేములకొండ గుట్ట నుండి యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ్మా స్వామి పాదాల వరకు ఈనెల 15-04-2025 నుండి 18-04-2025 వరకు జరిగే పాదయాత్ర కు సంబంధించిన టీ షర్ట్స్,క్యాప్ లను బిఆర్ఎస్ వి,బిఆర్ఎస్ వై,నాయకులకు అందజేశారు తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ వై రాష్ట్ర నాయకులు వలమల్ల కృష్ణ,బిఆర్ఎస్ వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూరుగు నవీన్ గౌడ్,శిగ వెంకటేష్ గౌడ్,శశిపాల్,బిఆర్ఎస్ వి రాష్ట్ర కార్యదర్శి నాగారం ప్రశాంత్,మునుగోడు నియోజకవర్గం బి ఆర్ఎస్వి అధ్యక్షులు నలపరాజు రమేష్ ,అవినాష్,తదితరులు.

## రాజీవ్ యువ వికాస్ పథకం నిరుద్యోగులకు వరం



**- ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలిలి**
**- అడవిదేవులపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శీలం వీరాంజనేయులు**

అడవిదేవులపల్లి:ఏప్రిల్ 11(నిజం న్యూస్)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం నిరుద్యోగ యువతీ యువకులకు వరం లాంటిదని మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శీలం వీరాంజనేయులు అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ప్రభుత్వ%శీ% నిరుద్యోగుల కోసం పనిచేయలేదు,తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగుల కోసం ప్రవేశపెట్టిన పథకాలు, అలాగే రైతు రుణమాఫీ, రైతుబంధు, రేషన్ కార్డు గల అర్హులందరికీ సన్నబియ్యం, ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదని, ఇది మాటల ప్రభుత్వం కాదు, చేతల ప్రభుత్వం అని ఇచ్చిన హామీలు ప్రతి ఒక్కటి కూడా ప్రభుత్వం అమలు చేసి చూపిస్తుందని అన్నారు. ఏప్రిల్ 5న ముగించాల్సిన ఈ పథకాన్ని ప్రభుత్వం అన్ని వర్గాల యువతీ, యువకులకు మరో అవకాశం ఇచ్చిందని,ఎస్సీ, ఎస్టి, బీసీ, మైనార్టీ నిరుద్యోగుల కోసం ఈ పథకం దరఖాస్తులు చేసుకుని సంక్షేమ ఫలాలను పొందాలని కోరారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేరుస్తుందన్నారు.

# ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే 198 జయంతి వేడుకలు



మునుగోడు ఏప్రిల్ 11 (నిజం న్యూస్): మన ప్రియతమ నాయకులు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి వ్యక్తిగత మునుగోడు క్యాంపు కార్యాలయంలో ఈరోజు మహాత్మ జ్యోతి రావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలోమునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు, చండూర్ మార్కెట్ చైర్మన్ దోటి నారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి, ఓబీసీ జిల్లా కార్యదర్శి బూడిద లింగయ్య, వేమిరెడ్డి జితేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ పందుల భాస్కర్, మాజీ సర్పంచులు. మిర్యాల వెంకన్న, జాల వెంకన్న, తాటికొండ సైదులు, నకరికంటి యాదయ్య, సాగర్ లింగస్వామి, హైమత్, జంగిలి నాగరాజ్, ఆరేళ్ల సైదులు, పండ్ల బండి సైదులు, మునుకుంట్ల పరమేష్, ఆవుల శ్రీను, యాదయ్య, శివయ్య, అంజయ్య తదితరులు పాల్గొన్నారు...

**ఆలేరు ఏప్రిల్ 11 (నిజం చెపుతాం)**



సంఘసంస్కర్త,బలహీన వర్గాల భవితకు మార్గదర్శి జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక కోర్టులో ఇటీవల నూతనంగా ఎన్నికైన బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మిరియాల వనమరాజు ఆధ్వర్యంలో జ్యోతి రావు పూలే జయంతి నీ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు తుంగ హరికృష్ణ,సీసా శ్రీనివాస్,కల్లూరి సిద్ధులు,గొట్టిపాముల సాయి కృష్ణ,బి.హనుమంతు,పి.రవికుమార్,గ్యార పోశెట్టి,నాయకం రమేష్ తదితరులు ఉన్నారు.

**ఆలేరు ఏప్రిల్ 11 (నిజం చెపుతాం)**

అంటరానితనం ఉద్ధృతంగా ఉన్న రోజుల్లో అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన ధీరోదాత్తుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని సామాజిక సమరసత వేదిక తెలంగాణ ప్రాంత కళా విభాగం కన్వీనర్ బండిరాజుల శంకర్



అన్నారు.జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని పూలే విగ్రహానికి పూలమాల సమర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ పూలే తన సహధర్మచారిణి సావిత్రిబాయి పూలేకి చదువు నేర్పి ఆమె అధ్వర్యంలో మహిళా విద్యాలయాలు స్థాపించి మహిళల అభ్యున్నతి కోసం పాటుపడిన స్త్రీ అభ్యుదయవాది అని అన్నారు.దంపతులిరువురు అణగారిన వర్గాల కోసం జీవితాంతం పోరు సల్పిన ఆదర్శ దంపతులు వారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్,సమరసత వేదిక సభ్యులు తరిగొప్పుల రమేశ్,జూకంటి సిద్ధులు,నారగోని భీమేశ్,బొడ్డు రమేశ్,మహదేవుని కృష్ణమూర్తి,సందెన శంకర్,బీజన భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

**ఆలేరు ఏప్రిల్ 11 (నిజం చెపుతాం)**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షుడు కార్యకర్తల ఆధ్వర్యంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికై అవిశ్రాంతంగా కృషి చేసిన మహనీయులు ప్రముఖ సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఆలేరు పట్టణ ఓబిసి మోర్చా అధ్యక్షుడు ఎగ్గిడి సంపత్ ఘన నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ అధ్యక్షులు నందగంగేష్,జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి కామిటికారి కృష్ణ,జిల్లా సీనియర్ నాయకులు బడుగు జాంగిర్,జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షులు కంతుల శంకర్,సాయిగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు బైరి మహేందర్ గౌడ్,పట్టణ కార్యదర్శి వెంకటేష్,మహిళా మోర్చా కీర్తి,ఎస్సీ మోర్చా సుక్కరాజు,తోట ప్రశాంత్,రమణ,చిలుగురి నర్సిరెడ్డి,కార్యకర్తలు పాల్గొన్నారు.

**సంస్థానం నారాయణపురం,ఏప్రిల్11,(నిజం చెపుతాం)**

:బడుగుల పితామహుడు సంఘసంస్కర్త సామాజికవేత్తగా సమసమాజస్థాపన కై అహర్నిశలు కృషి చేసిన కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడిన దీశాలి. రచయిత మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే జంట విగ్రహాల వద్ద హయత్ నగర్ లో దళిత బహుజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన మహాత్మ జ్యోతిరావు పూలే 199 వ జయంతి మహోత్సవాలలో



హైదరాబాద్ లోని ఫిలింనగర్ చిన కృష్ణయ్య యాదవ్ ఆధ్వర్యంలో నిర్మాణం చేసుకున్న జ్యోతిరావు పూలే,సావిత్రి బాయి పూలే ల్ జంట విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమం లో పాల్గొని ఆ మహనీయుడికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించిన బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి గణం నర్సింహ్మా కురుమ.ఈ కార్యక్రమంలో హయత్ నగర్ దళిత బహుజన సంఘాల నాయకులు ఎర్ర రవీందర్,పారంద స్వామి తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి దయ్యాల అశోక్ కురుమ,బహుజన సంఘాల నాయకులు,తదితరులు,పాల్గొన్నారు.

**డిండి ఏప్రిల్ 11 (నిజం చెపుతాం)**



అంటరానితనం ఉద్ధృతంగా ఉన్న రోజుల్లో అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన ధీరోదాత్తుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని మండల పరిషత్ అభివృద్ధి అధికారి వెంకన్న అన్నారు.జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని పూలే విగ్రహానికి పూలమాల సమర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ పూలే తన సహధర్మచారిణి సావిత్రిబాయి పూలేకి చదువు నేర్పి ఆమె అధ్వర్యంలో మహిళా విద్యాలయాలు స్థాపించి మహిళల అభ్యున్నతి కోసం పాటుపడిన స్త్రీ అభ్యుదయవాది అని అన్నారు.దంపతులిరువురు అణగారిన వర్గాల కోసం జీవితాంతం పోరు సల్పిన ఆదర్శ దంపతులు వారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ సీనియర్ అసిస్టెంట్ శివానందం జూనియర్ అసిస్టెంట్ వివేక్ కుమార్, నవీన్ కుమార్ శివాజీ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ పైలాకు ఘన నివాలులర్పించిన న్యూడెమోక్రసీ శ్రేణులు

ఆలేరు ఏప్రిల్ 11 (నిజం చెపుతాం) సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ కార్యదర్శి,కేంద్ర కమిటీ సభ్యులు,శ్రీకాకుళ గిరిజన సాయుధ రైతాంగ పోరాట యోధుడు కామ్రేడ్ పైలా వాసుదేవరావు 15వ వర్ధంతి సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు లో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో నిర్వహించారు.కామ్రేడ్ పైలా చిత్ర పటానికి పూలమాలలు వేసి సంతాప సూచకంగా రెండు నిమిషాలు ఘనంగా విప్లవ నివాళులర్పించారు.ఈ సందర్భంగా అఖిల భారత రైతు.కూలీ సంఘం (ఏ ఐ కే ఎం ఎస్) రాష్ట్ర అద్యక్షులు మామిడాల బిక్షపతి మాట్లాడుతూ కమ్యూనిస్టు విప్లవ కారులు నిరంతరం చస్తూ పుడుతూనే ఉంటారని,విప్లవమనేది నిత్య నిర్బంధాలతో,అనేక త్యాగాలతో కూడుకున్నదని,కమ్యూనిస్టు విప్లవకారులు నిరంతరం కష్ట జీవులు,కార్మిక వర్గం, పేదల పక్షాన నిలబడి పోరాడే ప్రజా నాయకులని,ఆ కోవకు చెందిన కామ్రేడ్ పైలా వాసుదేవరావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో నక్సలైట్ నాయకుడుగా ప్రభావ వంతమైన విప్లవోద్యమాన్ని నిర్మించాడని,ముఖ్యంగా నక్సల్బరీ,శ్రీకాకుళ గిరిజన సాయుధ రైతాంగ పోరాట వారసత్వంలో ఎన్నో విలువైన,ఉన్నతమైన విప్లవ ప్రజా ఉద్యమాలను నడిపిపాడని అన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్,ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా గౌరవాధ్యక్షులు మామిడాల సోమయ్య,జిల్లా అధ్యక్షులు కల్లెపు అడివయ్య,ఉపాధ్యక్షులు చిర బోయిన రాజయ్య,ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్,ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్,ప్రధాన కార్యదర్శి గడ్డం నాగరాజు,టంగుటూరు మాజీ సర్పంచ్ కట్టా సమరసింహారెడ్డి, మామిడాల బాల మల్లేష్,మారు జోడు సిద్దేశ్వర్,నమిలే స్వామి,ఆర్.ఉదయ్,తలారి వెంకటేష్,కళ్ళేపు



చంద్రయ్య,సుంచు రాములు,వడ్డేపల్లి సాయి తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి

**- బట్టుపల్లి అనురాధ ఐద్వా జిల్లా కార్యదర్శి**

ఆలేరు ఏప్రిల్ 11 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక కాటమయ్యబస్తీలో ఐద్వా మహిళా సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పెంచిన గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలని ఖాళీగా ఉన్న గ్యాస్ బండలకు పూలమాలతో ముస్తాబు చేసి కట్టెల పొయ్యి వెలిగించి వినూత్నమైన పద్ధతిలో నిరసన కార్యక్రమం చేపట్టారు.కార్యక్రమానికి హాజరైన మహిళా సంఘం జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను పెంచడం వలన నిత్యవసర సరుకుల ధరలు చుక్కల్లో చేరయని పేదలు,మధ్యతరగతి ప్రజలు ఈ ధరల వల్ల మంచి ఆహారాన్ని తీసుకోలేని పరిస్థితులలో దేశ పరిస్థితులు దాపరించాయని,వెంటనే పెంచిన గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలని ఆమె డిమాండ్ చేశారు.గతంలో ఎన్నికలకు ముందు 100 రూపాయలు తగ్గించి ఇప్పుడు మల్ల పాత ధరలకే గ్యాస్ ను పెంచడం వలన కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పేదలు మహిళల పై కక్ష సాధించే విధంగా ఉందని అన్నారు.గతంలో గ్యాస్ ధరలు పెంచినప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నటువంటి ఉజ్వల యోజనలో ఇచ్చిన గ్యాస్ ధరల పెంపు జరగలేదని కానీ ఈ సారి కార్పొరేట్ సంస్థలకు మోకరిల్లిన నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉజ్వల వినియోగదారులను సైతం గ్యాస్ ధర పెంచిందని దీనివల్ల సమాజంలో అట్టడుగున ఉన్న పేదలు ఎస్సీ,ఎస్టీ, బీసీ లపై




చాలా ప్రభావం చూపుతుందని పెట్రోల్ డీజిల్ రేట్లు పెరగడం వలన ప్రత్యక్షంగా నిత్యాసర సరుకుల ధరలు పెరిగి మహిళలు చిన్న పిల్లలు పౌష్టికాహారం తీసుకోలేని పరిస్థితిలో అనేక సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు.వెంటనే పెంచిన గ్యాస్ డీజిల్ పెట్రోల్ ధరలను తగ్గించకపోతే మహిళలందరూ ఏకమై కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున తిరగ బడే రోజులు దగ్గరలో ఉన్నాయని ఆమె హెచ్చరించారు.అనంతరం ఈ కార్యక్రమానికి హాజరైన మహిళలు మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా మహాత్మునికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మురిగాడి స్వరూప,ఐలి చంద్రకళ,రాజబోయిన భాగ్య,ఘనగాని భాగ్యమ్మ,మొరిగాడి అనిత,రుద్రవీణ స్వప్న,భాగ్యమ్మ, చంద్రగిరి లత,దుడుక ఉమారాణి,లక్కాకుల లలిత,మొరిగాడి రాజమ్మ,కడవేరి లావణ్య,బంద్రు లక్ష్మి,రచ్చ వజ్రమ్మ,మెరుగు లక్ష్మి,ఎలగందుల దాసు,ఎలగందుల పద్మ,సత్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సన్న బియ్యం ప్రభావం మార్కెట్లో దిగొస్తున్న సన్న బియ్యం ధరలు





డిండి ఏప్రిల్11, నిజంచెపుతాం తెలంగాణ ప్రభుత్వము రేషన్ దుకాణాలు ప్రవేశపెట్టిన సన్న బియ్యము నిరుపేద కుటుంబాల కళ్లలో సంతోషము – ప్రైవేట్ దుకాణాలలో క్వింటాలు రూ.400 నుంచి రూ.600 వరకు తగ్గిన ధరలు ఇప్పటికే జిల్లాల్లో రేషన్ దుకాణాలలో 80 శాతం సన్నబియ్యం పంపిణీసన్న బియ్యం ధరలు దిగొస్తున్నాయి.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తెల్లరేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తుండడంతో మార్కెట్లో బియ్యం ధరలు క్రమంగా తగ్గుముఖం పడుతున్నాయి. గత నెల వరకు ఫైన్ క్వాలిటీ రైస్ ధరలు క్వింటాల్ రూ.6,500 నుంచి రూ.5,800 వరకు పలికాయి. ఇప్పుడు క్వింటాల్ కు రూ.5 వేల లోపే ధర పలుకుతోంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సన్న రకం వరి సాగును ప్రోత్సహించింది. సన్న వడ్లకు క్వింటాల్కు రూ.500 బోనస్ ప్రకటించింది. దీంతో అటు ప్రభుత్వం, ఇటు మిల్లర్లు పోటీపడి సన్న వడ్లు కొనుగోలు చేశారు. సప్లై పెరగడంతో వ్యాపారులు సన్న బియ్యం ధరలు తగ్గించారు.గత బి.ఆర్.ఎస్ పాలనలో రేషన్ కార్డుదారులకు దొడ్డు బియ్యం పంపిణీ చేయడంతో వాటిని తినలేక పేదలు మార్కెట్ లో అమ్ముకొని సన్న బియ్యం కొనుగోలు చేసేవారు. దీంతో సన్న బియ్యం ధరలు విపరీతంగా పెరిగాయి. గత ఉగాది పర్వదినం నాడు కాంగ్రెస్ ప్రభుత్వము పేదలకు సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించింది. మరోవైపు పంపిణీ చేసిన సన్న బియ్యం సైతం నాణ్యతా ఉండడంతో ఎన్నడూలేని విధంగా లబ్ధిదారులు సన్న బియ్యం తీసుకునేందుకు రేషన్ షాపులకు ఎగబడ్డారు. ఇప్పటికే జిల్లాల్లో దాదాపు 80 శాతం వరకు పంపిణీ పూర్తయింది.రేషన్ కార్డు ఉన్న ఒక్కో లబ్ధిదారుడికి ప్రభుత్వం ఆరు కేజీల చొప్పున సన్న బియ్యం సరఫరా చేస్తోంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో మొత్తం 29,28,549 మంది లబ్ధిదారులు ఉండగా, ప్రతినెలా 17,869 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం పంపిణీ చేయనుంది. గతంలో దొడ్డు రకం బియ్యం పంపిణీ చేయడంతో వాటిని లబ్ధిదారులు రేషన్ డీలర్లకే అమ్ముకోవడంతో పెద్ద ఎత్తున రీ సైకిలింగ్ జరిగేవి.

ప్రస్తుతం సన్న బియ్యం లబ్ధిదారులే వినియోగిస్తుండడంతో మార్కెట్ లో కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపడం లేదు.ప్రస్తుతం సన్న బియ్యానికి డిమాండ్ తగ్గడంతో క్వింటాల్ కొత్త బియ్యాన్ని రూ.5 వేల నుంచి రూ.6 వేల దాకా అమ్మారు. బీపీటీ సోనా రూ.5,400, ఆర్ఎన్ఆర్ రూ.5,400, హెచ్ఎంటీ రూ.5,600, జైశ్రీరాం రూ.5,500 దాకా విక్రయించారు. పాత బియ్యాన్ని రూ.5,800 నుంచి రూ.6,500 దాకా అమ్ముకున్నారు. గత నెలతో పోలిస్తే ప్రస్తుతం మార్కెట్లో కొత్త బియ్యం రకాన్ని బట్టి రూ.4 వేల నుంచి రూ.5 వేల వరకు విక్రయిస్తున్నాయి. ఈ నెలలో క్వింటాల్కు రూ.400 నుంచి రూ.600 వరకు ధరలు తగ్గుముఖం పట్టాయి.

# పించన్ దారులను మోసం చేసిన మొట్టమొదటి ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**- బిజెపి మండల ఉ పాధ్యక్షుడు సంపతి సుధాకర్ రెడ్డి**



సంస్థాన్ నారాయణపురం,ఏప్రిల్11, (నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండలం కేంద్రంలో స్థానిక భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మండల శాఖ ఉ పాధ్యక్షులు సంపతి సుధాకర్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వయసు పైబడిన వృద్ధులకు ప్రభుత్వం అండదండగా నిలవాలనే సదుద్దేశంతో మొదటగా నెలకు 70 రూపాయలతో మొదలైన పింఛన్లను తర్వాత వచ్చిన టిడిపి ప్రభుత్వం 100 రూపాయలు ఇస్తానని మాట నిలబెట్టుకున్నారు.ఆ తర్వాత వచ్చిన రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం 200 ఇస్తానని మాట నిలబెట్టుకున్నారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన టిఆర్ఎస్ కేసీఆర్ ప్రభుత్వం ఇతర హామీలను పక్కన పెట్టి ప్రజలను మోసం చేసినా పింఛన్ దారులను మోసం చేయకూడదని నెలకు వెయ్యి రూపాయలు పింఛన్ ఇస్తానని చెప్పి,మాట నిలబెట్టుకున్నారు.అదే కెసిఆర్ రెండవసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పుడు కూడా మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కిన సరే కానీ నెలకు 2016/- రూపాయల పెన్షన్ ఇస్తానని చెప్పి మాట నిలబెట్టుకున్నాడు.కానీ ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వృద్ధులకు ఒంటరి మహిళలకు గీత కార్మికులకు నెలకు 4000/- నాలుగు వేల రూపాయలు పింఛన్లు ఇస్తానని వికలాంగులకు నెలకు 6000/- ఆరు వేల రూపాయలు ఇస్తానని ప్రగల్భాలు చెప్పి హామీలు ఇచ్చి చివరకు పింఛన్ దారులను కూడా మోసం చేసిన మొట్టమొదటి ఏకైక ముఖ్యమంత్రిగా చరిత్రలో నిలిచిపోనున్నాడు.కాబట్టి రాబోయే రోజుల్లో పింఛన్ దారులు ఎవరు కూడా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసే పరిస్థితి లేకుండా పోయిందని,రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలోనే పింఛన్ దారుల సత్తా ఏమిటో కాంగ్రెస్ పార్టీకి చూపిస్తారని ఆయన ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు,పాల్గొన్నారు.

# చిత్రపటానికిపూలతో నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు

గూడూరు ప్రతినిధి ఏప్రిల్ 11 నిజం చెబుతాం గూడూరు మండలం గాజుల గట్టు గ్రామం లో ఆరే వీరన్న తల్లి ఆరే మల్లికాంబ ఇటీవలే మరణించగా వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి చిత్రపటానికి పూలతో నివాళులు అర్పించిన మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాధవ పెద్ది రమేష్ చందర్ రెడ్డి.వారితోపాటు మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్ గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి. మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్. చంటి స్వామి. గూడూరు టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు రాసమల్ల యాకయ్య. మండల కాంగ్రెస్ నాయకులు పంజరబోయిన శ్రీను.



గాజుల గట్టు కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# జాతీయ కార్యక్రమాలను ముందంజలో ఉంచాలి

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.రవి రాథోడ్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్.11, (నిజం న్యూస్)జాతీయ కార్యక్రమాలను జిల్లాను ముందంజలో ఉ ంచాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి.రవి రాథోడ్అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్, హెల్త్ సూపర్వైజర్స్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ, జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు మెటర్నల్ చైల్డ్ హెల్త్ ప్రోగ్రాం, అసంక్రమిత వ్యాధులు, విస్తృత వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం,ట్యూబర్ క్లోసిస్, లెప్రసీ, హెచ్ఐవి ఎయిడ్స్, కార్యక్రమాలను ముందంజలో ఉంచాలని హెల్త్ స్టాఫ్ అందరూ వేసవికాలంలో ప్రతి సెంటర్లో , ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఓ ఆర్ ఎస్ కార్నర్స్ సమకూర్చుకోవాలని, మందులను అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో



డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ ప్రమీల, ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ లక్ష్మీనారాయణ,డాక్టర్ సారంగం, డిపిఎం నీలోహన, హెల్త్ ఎడ్యుకేటర్స్ కె.వి రాజు, గీత, డిడియం సౌమిత్,రాజ్ కుమార్, డిపిహెచ్ఎన్ఓ మంగమ్మ,సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# అంధకార సమాజానికి వెలుగుని చూపిన సామాజికవెత్త మహాత్మ జ్యోతిరావు పూలే...

**- ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి ఉత్సవాలు**
**- సిపిఎం పార్టీ చెన్నారావుపేట మండల నాయకులు జన్ను రమేష్**

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఏప్రిల్ 11(నిజం న్యూస్)చెన్నారావుపేట మండల కేంద్రంలో జాగృతి విద్యానికేతన్ స్కూల్లో మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అనంతరం సిపిఎం పార్టీ చెన్నారావుపేట మండల నాయకులు జన్ను రమేష్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడి సమ సమాజ స్థాపనలో భావితరాలకు నిత్య స్ఫూర్తిగా నిలిచిన మహానేత మహాత్మ జ్యోతిరావు పూలే 1947వ సంవత్సరంలో దేశంలో అక్షరాస్యత 11 శాతం మాత్రమే, అంటే సమాజంలో సుమారు నూటికి 89% మందిని చదువుకు దూరం పెట్టడం జరిగింది , ఇలా చదువుకు దూరం చేయబడిన వారిలో అత్యధికంగా దళిత బహుజన కులాలకు సంబంధించిన వారే ఉండేవారు. నాటి సమాజం పట్ల నిజాయితీ దృక్పథం కలిగిన ప్రతి ఒక్కరికి అర్థం అవుతుంది , దళిత బహుజన కులాల ప్రజలను స్త్రీలను చదువుకు దూరంగా ఉ ంచేందుకు అత్యంత తీవ్రమైన ఆకాంక్షలను శతాబ్దాల పాటు కొనసాగించారు భారతదేశంలోని మొదటి ఉపాధ్యాయుడిగా నిలిచారు మహాత్మ జ్యోతిరావు పూలే సామాజికవేత్త సంఘ సేవకుడు విద్యాసంస్థలను స్థాపించి భవిష్యత్తు తరానికి ఆదర్శంగా నిలిచారు.ఇలాంటి మహనీయుల జయంతులు వర్ధంతిలు కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలి అని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో టీచర్స్ దేవి, శిరీష , కవిత, రేణుక, రాధిక, సృజన తదితరులు పాల్గొన్నారు.



# భూపాలపల్లి లో ఘనంగా మహాత్మా జ్యోతిబాపూలే జయంతి వేడుకలు

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) ఏప్రిల్ 11: బహుజన్ సమాజ్ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మహాత్మ జ్యోతిబాపూలే 198వ జయంతి కార్యక్రమాన్ని జయశంకర్ జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఈసీ మెంబర్ సంగి రవి జయశంకర్ జిల్లా ఇన్చార్జ్ వేల్పుగొండ మహేందర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పొన్నం బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ భారతదేశంలో అగ్రవర్ణాల కుట్రలను ఆధిపత్య ధోరణిలను ఎదురించి అణగారిన పీడీత వర్గాలకు విద్య ప్రాముఖ్యతను తెలియజేసి, వారిలో చైతన్యం నింపి మహిళ అక్షరాస్యతకు పాటుబడ్డ గొప్ప త్యాగజీవి అని సత్యశోదకు సమాజాన్ని స్థాపించి బ్రాహ్మణీయ ఆధిపత్యాన్ని వ్యతిరేకించిన దీశాలి మహాత్మ జ్యోతిబాపూలే అని వారి పోరాట స్ఫూర్తితో రాష్ట్రంలో రాబోయే రోజులలో బహుజన రాజ్యాధికారాన్ని సాధించుకోవాలని, అందుకు అణచివేయబడ్డ కులాలు సంఘటితమై రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మేకల ఓంకార్, జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు రాజ్ కుమార్, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ మురారి సదానందం, నియోజకవర్గ అధ్యక్షులు దామోదర్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కోడేపాక విజయ, భూపాలపల్లి మండల అధ్యక్షులు బుర్రి కుమారస్వామి కురుమ మండల ఉ పాధ్యక్షులు రేణిగుంట్ల సునీల్, టేకుమట్ల మండల అధ్యక్షులు సంగి రవివర్మ, చిట్యాల మండల అధ్యక్షులు బొమ్మ సురేందర్ గౌడ్ తదితర నాయకులు పాల్గొన్నారు



# మహాత్మా జ్యోతి బాపూలే ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలి...

**- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్.11, (నిజం న్యూస్)హక్కుల కోసం పోరాడిన మహాత్మా జ్యోతి బాపూలే బలహీన వర్గాలకు ఆత్మ స్థైర్యం కల్పించి, వారి హక్కుల కోసం పోరాడిన మహనీయుడు జ్యోతిబా పూలే అని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతి బాపూలే 199వ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా విచ్చేసిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో తో కలిసి జ్యోతి వెలిగించి ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కలెక్టర్ తో పాటు వివిధ సంక్షేమ సంఘ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతి బాపూలే జీవిత చరిత్రను వివరిస్తూ సాంస్కృతిక సారథి కళాకారులు ఆలపించిన గీతాలు ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ బలహీన వర్గాలకు ఆత్మస్థైర్యం కల్పించి, వారి హక్కుల కోసం పోరాడిన మహనీయుడు మహాత్మా జ్యోతి బాపూలే అని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. ఉ ద్యమకర్త, సంఘసేవకుడు, సామాజిక తత్వవేత్త, మహిళా అభ్యుదయ వాది, నిరంతరం మహిళల విద్యాభివృద్ధికి కృషిచేసిన మహాత్మ జ్యోతి భాపూలేను యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. సమాజంలో కుల వివక్ష, అంటరానితనంపై పోరాటం చేసి, వెనుకబడిన బడుగు, బలహీన వర్గాలకు హక్కులు, మహిళలకు విద్యావకాశం కల్పించిన గొప్ప సంఘసంస్కర్త అని పేర్కొన్నారు. ఆయనను స్మరించుకోవడం ప్రతి ఒక భారతీయుడి బాధ్యత అని అన్నారు. ఈ కార్యాక్రమంలో బి.సి. డెవలప్మెంట్ అధికారి ఎం. నరసింహస్వామి, మైనారిటీ శాఖ అధికారి శ్రీనివాస్, జెడ్.పి సీ.ఈ.ఓ పురుషోత్తం, జిల్లా సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు, వ్యవసాయ శాఖ అధికారి విజయ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఘనపురపు అంజయ్య కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు మదన్ మోహన్, వినోద్, కుల సంఘాల నాయకులు కామా సంజీవరావు, కిషన్ నాయక్ బోడ లక్ష్మణ్ నాయక్, పొన్నాల యుగంధర్, చిత్తారి సోమన్న, సూర్య ప్రకాష్, సాయికుమార్, పింద్రాల రాందాస్, మంద శశి, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.



# పూలే దంపతుల ఆదర్శ విద్యా విధానం కోసం పోరాడుదాం

**కెవిపిఎస్ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 11,( నిజం న్యూస్)మహబూబాబాద్ పట్టణంలో శుక్రవారం నాడు మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతినీ కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం జిల్లా అధ్యక్షులు చీపిరి యాకయ్య అధ్యక్షతన జరిగిన సభలో కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి పాల్గొని ప్రసంగించారు. నిమ్న కులాల వారి కోసం. స్త్రీల కోసం దేశంలోనే ప్రప్రథమంగా పాఠశాలలు స్థాపించి విద్య వ్యాప్తి ద్వారా వారిని దాస్య విముక్తిని చేసేందుకు. కుల వివక్షతను సాంఘిక దోపిడిని మూఢనమ్మకాలను వాటికి కేంద్ర.బిందువైన బ్రాహ్మణ ఆధిపత్యాన్ని బద్దలు కొట్టేందుకు తిరుగుబాటు బావుటాను ఎగరవేసిన తొలి తరం సామాజిక విప్లవకారుడు జ్యోతిరావు పూలే అన్నారు. మన దేశంలో విద్య అగ్రవర్ణాల గుప్త సొత్తుగా ఉండేది. స్త్రీలైతే ఏ కులానికి చెందిన వారైనా నాలుగు గోడల మధ్య బందీలుగా పడి ఉండాల్సిందే .విద్య మీద రాజ్యం మీద .మతం మీద. బ్రాహ్మణులదే తిరుగులేని పెత్తనం ఆచారాలు. సాంప్రదాయాలు. ధర్మం. న్యాయమంటూ వారు బోధించే నీతులన్నీ .వారి ఆధిపత్యం కొరకే అన్నట్టు నడిచిన కష్టమైన ఆనాటి కాలంలోనే సమానమైన మరో సమాజం కోసం నడుం బిగించాడు. మహాత్మ జ్యోతిరావు పూలే అన్నారు నేటి జరుగుతున్న కుల వివక్ష రూపాలపై పూలే స్ఫూర్తితో ప్రతిఘటన పోరాటాలకు సిద్ధం కావాలని రామ్మూర్తి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు, చీపిరి యాకయ్య, జిల్లా నాయకులు మందుల మహేందర్, .చేపూరి గణేష్, మచ్చ వెంకన్న. సువర్ణపు ముత్తయ్య. అశోక్. తదితరులు పాల్గొన్నారు.



# సిఎమ్ఆర్ఎఫ్ చెక్కుల పంపిణి చేసిన కాంగ్రెస్ నాయకులు




బయ్యారం:ఏప్రిల్.11.నిజం చెపుతాం)ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశానుసారం సింగారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు 2 లక్షల 45 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో చెక్కులు అందుకున్న లబ్ధిదారులు చాట్ల స్వరూప రాణి కి 30 వేలు,బానోత్ సువాలికి 20వేలు, చుంచు సరస్వతి 24వేలు,బానోత్ వల్య 51వేలు, కొండపల్లి రాజు 60వేలు,వడ్లమూడి మహేష్ 60వేలు అందించారు..ఈ కార్యక్రమంలో సింగారం గ్రామ యువ నాయకుడు సపవట్. రాందాస్ నాయక్, గ్రామ అధ్యక్షుడు గంగావత్ రవి నాయక్, మాజీ ఎంపిటిసి గంగావత్ గోపాల్ నాయక్,చాట్లా వెంకన్న,చెరుకుపల్లి రవి,భానోత్ చంద్రు, లాల్య,గంగావత్ భీముడు, కొత్తపల్లి సీతారాములు,గంగావత్ రాంకీ, గుగులోత్ మహేష్, గుగులోత్ వీరన్న,బాధవత్ గణేష్,చుంచు రాంబాబు, జినుగు వెంకన్న,కొండ్ర వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సీతక్కకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటాం



**- రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ డైరెక్టర్ వసంత శ్రీనివాస్ యాదవ్**
**- 30 పడకల ఆస్పత్రిని 50 పడకల ఆస్పత్రి గా అప్ గ్రేడ్ చేయడంతో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు**

ఏటూరునాగారం, నిజం చెపుతాం ఏప్రిల్ 11 : రాష్ట్ర మంత్రి దనసరి సీతక్క కృషితో ఏటూరునాగారం మండలం అభివృద్ధి పథకంలో దూసుకుపోతోందని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ డైరెక్టర్ వసంత శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఏటూరునాగారంలోని 30 పడకల ప్రభుత్వ ఆస్పతిని 50 పడకల ఆస్పత్రిగా అప్ గ్రేడ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం రూ. 22 కోట్ల నిధులు మంజూరు చేయడంతో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్త చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని సామాజిక ప్రభుత్వ ఆస్పత్రి ఎదుట ప క్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు సీతక్క, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి డామోదర రాజనరసింహ చిత్రపటాలకు జిల్లా, మండల, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం చేశారు. మండల పార్టీ అధ్యకుడు చిటమట రము అధ్యకతన జరిగిన ఈ కార్యక్రమానికి వసంత శ్రీనివాస్ ముఖ్యఅదితిగా హాజరై మాట్లాడారు. ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యేగా, రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి సీతక్క నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యంగా ఏటూరునాగారం మండలానికి నిరంతరం కృషి చేసు న్నారని కొనియాడారు. 50 పడకల ఆస్పత్రి అప్ గ్రేడ్ వల్ల ఏటూరునాగారం, కన్నాలు నగూడెం, మంగపేట, తాడ్వాయి. వాజేడు, వెంకటాపురం మండలాల ప్రజలకు అత్యవసర పరిస్థితుల్లో తరణ వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని ప్రయాణ సమండం కూడా అదా అవుతుందని, రోగులును నిరంతరం పర్యవేక్షించడానికి వైద్యుల సంఖ్య కూడా పెరుగుతుందని శ్రీనివాస్ ఆశాబావం వ్యక్తం చేశారు. ఏటూరునాగారం మండల ప్రజల పక్షాన మంత్రి సీతక్కకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షుడు ఇరపడ్డ వెంకన్న, పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, మంగపేట మండల అధ్యక్షుడు జయరామ్ రెడ్డి కన్నాయిగూడెం మండల అద్యక్షుడు ఎమీ. అప్పర్ పాపా, వెంకటాపురం మండల అధ్యకుడు హుస్సేన్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు గుమ్మడి సోమయ్య, కన్నాయిగూడెం మాజీ జడ్పీటీసీ నామ కరం చందు గాందీ మండల ఇంచార్జీ పూజారి సురేందర్, నాయకులు ఎమీ. ఖలీల్ ఖాన్, ముక్కెర టాలయ్య, వావిలాల చిన్నఎల్లయ్యతో పాటు నాలుగు మండాల సీనియర్ నాయకులు, య వజన నాయకులు, గ్రామ అధ్యక్షులు, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళ ఆర్థిక అభివృద్ధియే ప్రభుత్వ ధ్యేయం

**- దేశంలో ఎక్కడలేని విధంగా రాష్ట్రంలో సన్న బియ్యం పథకం**
**- ఆధ్యాత్మిక, పర్యటక అభివృద్ధి ప్రాంతంగా శ్రీగుంజేడు ముసలమ్మ దేవాలయం**
**- స్త్రీ, శిశు, గర్బిణీ స్త్రీల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు**
**- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి, ధనసరి అనసూయ (సీతక్క)**





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 11,( నిజం న్యూస్)ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పథకం దేశానికె ఆదర్శం అని మంత్రి సీతక్క అన్నారు, శుక్రవారం మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలం గుంజేడు గ్రామంలో రేషన్ కార్డుదారుడు సిరబోయిన క్రాంతి కుమార్, వారి కుటుంబ సభ్యులు పద్మ, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అటవీ శాఖ అధికారి విశాల్, తదితర అధికారులతో కలిసి సీతక్క సన్న బియ్యం భోజనం చేశారు,ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేద ప్రజలకు మహిళలకు అన్ని వర్గాల ప్రజలకు చేదోడు, వాదోడుగా ఉ ంటుందని అన్నారు, ప్రతి పేదవాడి ఆకలి తీర్చేందుకు ఈ సన్న బియ్యం పథకం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు, మహిళ ఆర్థిక అభివృద్ధి కోసం ఉచిత బస్సు ప్రయాణం, 500 కె గ్యాస్ పంపిణీ పథకం, వడ్డీ లేని రుణల ద్వారా మహిళలు వివిధ నూతన వ్యాపారాలను ప్రారంభించి ఆర్థికంగా ఎదగాలని సూచించారు, ఇప్పపువ్వు ద్వారా ఉత్పత్తి అయ్యే పదార్థాల ద్వారా మహిళలకు ప్రతి ఒక్కరికి ఎంతో ఆరోగ్యకరమైన పదార్థాలు తయారు చేయాలని సూచించారు, సోలార్ విద్యుత్ సరఫరా ప్లాంట్, వ్యవసాయ ఆధారిత వ్యాపారులతోపాటు వాణిజ్య వ్యాపారాలను ప్రారంభించాలన్నారు, కొత్తగూడ మండలం శ్రీ గుంజేడు ముసలమ్మ గ్రామ ఐక్య సంఘానికి 60 లక్షలు, వడ్డీ లేని రుణాలు, 25 కోట్ల బ్యాంకు లింకేజీ, గంగారం మండలానికి 15 లక్షల వడ్డీ లేని రుణాలు, పది కోట్ల బ్యాంకులు లింకేజ్ మంజూరు చేయడం జరిగిందన్నారుశ్రీ గుంజేడు ముసలమ్మ ఆలయ అభివృద్ధికి ప్రత్యేక కార్యచరణ ప్రకటించి 50 లక్షల వ్యయంతో వివిధ అభివృద్ధి పనులను చేపట్టడం కోసం ప్రతిపాదన సిద్ధం చేయాలని, చుట్టుపక్కల అడవిని పెంపొందించాలని, ప్రభుత్వం, ఆలయ అభివృద్ధి కమిటీ ద్వారా ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు, ఆలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం అంతర్గత రోడ్ల అభివృద్ధి, త్రాగునీరు సౌకర్యం, మరుగుదొడ్ల సౌకర్యం, క్యూలైన్ల నిర్మాణం, తదితర సౌకర్యాలు కల్పించుటకు చర్యలు తీసుకుంటామని తెలిపారు, గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు, మహిళలకు, పౌష్టిక ఆహారం అందించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పోషణా పక్షం, కార్యక్రమం ద్వారా క్షేత్రస్థాయిలో వారికి కలిగే ఆరోగ్య ప్రయోజనాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు,కొత్తగూడ మండలం గాంధీనగర్ అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించి సామూహిక శ్రీమంతాలు, అక్షర అభ్యాసం, అన్నప్రాసం, చేశారు,అనంతరం ములుగు నియోజకవర్గం లోని కొత్తగూడ, గంగారం మండలాలు, జిల్లా అభివృద్ధిపై సంబంధిత అధికారులు పంచాయతీరాజ్, ఇంజనీరింగ్ అన్ని విభాగాల సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అటవీ శాఖ అధికారి విశాల్, రెవెన్యూ డివిజన్ అధికారి కృష్ణవేణి, డిడబ్ల్యుఓ ధనమ్మ, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, స్థానిక తహసీల్దార్ రమాదేవి, ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్, డిఎస్ఓ ప్రేమ్ కుమార్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, మండల ప్రత్యేక అధికారి వేముల సురేష్, జిల్లా అధికారులు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# జోరుగా సాగుతున్న రమణన్న గ్రామాల పర్యటన

**- రైతు నీటి కష్టాలు తీర్చడానికి చెక్ డ్యామ్ కడితే, ఈ సారు బాంబులు పెట్టి కూలగొట్టాడు.**
**- పార్టీ కండువా కప్పుకున్న నవాబ్ పేట యువత.**
**- మన సభ ఈ ప్రభుత్వానికి చెంప చెల్లుమనిపించాలి.**
**- భారీ బహిరంగ సభ మళ్ళీ భవిష్యత్లో ఎవరూ నిర్వహించలేరు.**
**- మన కార్యకర్తల దెబ్బకు కాంగ్రెస్ నాయకుల గుండె జల్లుమనాలి.**
**- దగుల్బాజీ ప్రభుత్వం, దౌర్బాగ్యమైన పరిపాలన చేస్తుంది.**
**- మాజీ ఏమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి.**





జయశంకర్ భూపాలపల్లి, చిట్యాల (నిజం చెపుతాం) ఏప్రిల్ 11: భూపాలపల్లి జిల్లా, చిట్యాల మండలం నవాబ్ పేట, ఏలేటిరామయ్యపల్లి, చింతకుంట రామయ్య పల్లి, కైలాపురం, తిరుమలాపూర్, గుంటూరుపల్లి, చిట్యాల మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను రజతోత్సవ సభకు సమాయత్తం చేస్తూ గ్రామ గ్రామాన పర్యటిస్తున్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జి గండ్ర వెంకట రమణా రెడ్డి. నవాబ్పేట గ్రామంలో యువత కలికోట రాజపోషయ్య, పర్లపెల్లి సుమంత్, కలికోట కార్తీక్, సంపంగి రాజకుమార్, ఓర్సు శ్రీకాంత్, కలికోట వాసు, మట్టేవాడ రాజు, పర్లపెల్లి అరుణ్ కుమార్ లు మాజీ ఎమ్మెల్యే రమణన్న సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ ఆనాడు మాట్లాడే బాష ఆధారంగా రాష్ట్రాలను విభజించే తరుణంలో తెలుగు రాష్ట్రాలయినా తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాలను ఒక్కటి గా కలిపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ప్రకటించడం జరిగింది. నాటి ఆంధ్ర పాలకుల అన్యాయాలను ఎదిరిస్తూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కొరకు 1969 లో మొట్ట మొదటి ప్రత్యేక తెలంగాణ ఉద్యమం చేపట్టగా ఆనాడు ఇందిరాగాంధీ ఏదో సూత్రాలు పెట్టి ఇప్పటి నుంచి తెలంగాణ రాష్ట్రాన్ని మంచిగా చూసుకుంటామని సర్దుబాట్లు చేయడం జరిగింది. మళ్ళీ తెలంగాణ రాష్ట్రానికి నీళు ,, నిధులు, నియామకాలల్లో అన్యాయం చేయడం జరిగింది. ఇవన్నీ కాదు మన రాష్ట్రం మనకి వస్తే మన హక్కులు మనకి ఉంటాయి అని మన నీళ్ళు నిధులు, నియామకాలు వస్తాయని కేసిఆర్ తన మంత్రి పదవికి రాజీనామా చేసి 2001 ఏప్రిల్ 27 న తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ స్థాపించి, తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం. మన తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకునేందుకు పుట్టిన మన బిఆర్ఎస్ పార్టీ ఈ నెల 27 న, 25 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా కేసిఆర్ రజతోత్సవ వేడుకలను ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఎల్కతుర్తి మండలంలో దాదాపు 1500 వందల ఎకరాలల్లో భవిష్యత్తులో ఎవరూ నిర్వహించని విధంగా నా భూతో నా భవిష్యత్ అనేలా నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు చిట్యాల మండలం నుండి అధిక సంఖ్యలో కార్యకర్తలు సకాలంలో సభకు హాజరుకావాలని తీవ్రమైన ఎండ కారణంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, మన జన జాతర చూసి ముఖ్యమంత్రి స్థాయి నుండి కింది స్థాయి కాంగ్రెస్ కార్యకర్త వరకు చెమటలు పట్టాలని కోరుతూ అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నాలి అని పిలుపునిచ్చారు.

# మహాత్మ జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా ఘన నివాళులు

**- బీసీ సంక్షేమ శాఖ సంఘం నాయకులు**
**- మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు**
**- కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు జ్యోతిబా పూలే**
**- స్త్రీల అభ్యున్నతికి, స్త్రీ విద్యకు కృషిచేసిన మహనీయులు**
**- తొలి బాలికల పాఠశాలను ప్రారంభించిన విద్యావేత్త**
**- సమ సమాజ స్థాపన చేసిన మహనీయుడు జ్యోతిబా పూలే**



గోవిందరావుపేట ప్రతినిధి ఏప్రిల్ 11 (నిజం చెపుతాం) ములుగు జిల్లా గోవిందరావుపేట మండల కేంద్రంలో బీసీ సంక్షేమ శాఖ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మహనీయులు మహాత్మ జ్యోతిబా పూలే జయంతి వేడుకలు ఏర్పాటు చేయగా.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ములుగు జిల్లా బీసీ సంక్షేమ శాఖ సంఘం అధ్యక్షులు చింతనిప్పుల భిక్షపతి,జిల్లా బీసీ సంక్షేమ శాఖ సంఘం కార్యదర్శి మధు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ గారు విచ్చేసి మహాత్మ జ్యోతిభా పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారు చేసినటువంటి సేవలను స్మరించుకున్నారు ఈ కార్యక్రమంలో వారితో పాటు మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తేళ్ల హరిప్రసాద్, ములుగు జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య,జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గనపాక సుధాకర్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసాపుత్ సీతారాం నాయక్,మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు మద్దలి నాగమణి,జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పెండెం శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పులుగుజ్జు వెంకన్న, సాయిబాబు,మాజీ ఎంపీటీసీలు గుండెబోయిన నాగలక్ష్మి అనిల్ యాదవ్,చాపల ఉమాదేవి, చల్వాయి గ్రామ కమిటీ అధ్యక్షులు వెల్పుగొండ ప్రకాష్, యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి పొన్నం సాయి, యూత్ కాంగ్రెస్ నాయకులు మణి చందు, మరియు వివిధ అనుబంధ సంఘాల నాయకులు,మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు ...

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగించాలి

**- విన్నకోట సురేష్**

బాపట్ల (నిజం చెపుతాం ) జ్యోతిరావు పూలే ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించి ,ఆయన చేసిన సేవలను నేటితరం యువతకు తెలియజేసే విధంగా ప్రదర్శన సభలు నిర్వహించాలని బాపట్ల నియోజకవర్గ జనసేన నాయకులు విన్నకోట సురేష్, గుంటూరు జిల్లా కార్యదర్శి గుంటుపల్లి తులసి కుమారి అన్నారు. డాక్టర్ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా బాపట్ల పట్టణంలోఉన్న స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో ఆయన పటానికి జనసేన పార్టీ ఆధ్వర్యంలో పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి విద్యా అందించాలని ఆలోచన విధానంతో సావిత్రిబాయ్ పూలే ద్వారా ఎందరో మహిళలకు విద్య నేర్పించి నాగరికతను నేర్పించి సమాజంలో జరిగే మంచి చెడులను వివరించిన గొప్ప సంఘసంస్కర్తలగా నిలిచారన్నారు. అటువంటి వారి గొప్ప చరిత్రను నేటి యువతకు తెలియకపోవడం బాధాకరమని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జ్యోతిరావు పూలే దంపతుల చరిత్రను నేటి తరం యువతకు తెలియజేసేలా ప్రత్యేక ప్రదర్శన సభలు



నిర్వహించి వారి వారు చేసిన గొప్ప పనులను వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కర్లపాలెం మండల అధ్యక్షుడు గోట్టిపాటి శ్రీకృష్ణ, బాపట్ల నియోజకవర్గ జనసైనికులు పసుపులేటి మహేష్, విష్ణుమొలకల చంద్రమోహన్, సంగీత ఏసోబు, అంకిరెడ్డి అనూష్, కంచర్లపల్లి నరేంద్ర, దండుప్రోలు కిషోర్,జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి మహాత్మ జ్యోతిరావు పూలే విశేష కృషి చేశారు

**- రాజానగరం శాసనసభ్యులు శ్రీ బత్తుల బాలరామకృష్ణ**

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ నిజం బ్యూరో( రామరాజు) ఏప్రిల్ 11 :-మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా కోరుకొండ మండల ప్రజా పరిషత్ ఆఫీస్ లో శు క్రవారం జరిగిన కార్యక్రమంలో ఆ మహనీయుని స్మృతికి ఘన నివాళులు అర్పించారు .అంటరానితనం, కుల వివక్ష నిర్మూలన కోసం పూలే అలుపెరుగని పోరాటం చేశారని...స్త్రీ విద్య కోసం పోరాడిన గొప్ప సంస్కర్త జ్యోతిరావు పూలే అని, సమసమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారన్నారు.. మహాత్మ జ్యోతిరావు పూలే జీవితం ప్రతిఒక్కరికి స్ఫూర్తిదాయకమని... పూలే ఆశయ సాధనకు పునరంకితం కావడమే మనం అర్పించే ఘన నివాళి అని ఈ సందర్భంగా పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో జనసేన



తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, ప్రభుత్వ అధికారులు, కార్యకర్తలు, జనసైనికులు పాల్గొన్నారు..

# దేశ ప్రజలకు శ్రీ మహాత్మ జ్యోతిరావు పూలే

**జయంతి శుభా కాంక్షలు.....తాంద్ర సాంబశివరావులి**

బాపట్ల (నిజం చెపుతాం)ప్రముఖ సంఘ సంస్కర్త, బడుగు బలహీన వర్గాల దీనజన భాందవుడు, కుల నిర్మూలన పోరాట యోధుడు ముఖ్యంగా మహిళాబ్యుదయం కోసం పాటుబడిన కృషీవలుడు స్వర్గీయ జ్యోతిరావు పూలే గారి జయంతి సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం తరుపున జ్యోతిరావు పూలే మరియు వారి ధర్మపత్ని సావిత్రీబాయి పూలే ల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించిన రాష్ట్ర అధ్యక్షులు తాంద్ర సాంబశివరావు. కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి రావు, బాపట్ల జాయింట్ సెక్రటరీ ఆసోది రామకృష్ణా రెడ్డి, సీనియర్ మాజీ సైనికులు %జప్త్రజ%




కృష్ణా రావు, పసుపులేటి ప్రసాద్, వల్లూరి భావన్నారాయణ, రుక్మధరారావు, డి వెంకటేశ్వర్లు, పర్వత రెడ్డి రామాంజనేయులు, కోకి ధర్మా రెడ్డి మొదలగు మాజీ సైనికులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకల్లో జిల్లా అధికారులు మరియు నాయకులు

బాపట్ల (నిజం చెపుతాం)మహాత్మ జ్యోతిబా పూలే గారి 199వ జయంతి సందర్భంగా బాపట్ల పట్టణంలోని కొత్త బస్టాండ్ సెంటర్ వద్ద గల మహాత్మ జ్యోతిబా పూలే గారి విగ్రహనికి జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ,బాపట్ల పార్లమెంటు సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ తో కలిసి బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొని మహాత్మ జ్యోతిబా పూలే గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ , మాజీ ఎమ్మెల్యే చీరాల గోవర్ధన్ రెడ్డి ,ఆర్.డి.ఓ గ్లోరియా ,ఎం.ఆర్.ఓసలీమా ,బాపట్ల పట్టణ మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి , బాపట్ల పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు మరియు తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు.



# స్థానికులకు ఉపాధి కల్పించాలి...





**- ల్యాండ్ పర్పస్ అభ్యుదయ సంఘం....**

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో ( రామరాజు) ఏప్రిల్ 11:-వలస పాకల దురగాలమ్మ ఆలయం వద్ద శివకృష్ణ అధ్యక్షతన సమావేశం జరిగింది. సమావేశంలో ఆయన మాట్లాడుతూ వలస పాకంల రోడ్డు, కోరమండల్ రోడ్డునీ ఆనుకుని ఎన్ ఎఫ్ సి ఎల్ వరకు తక్షణమే రోడ్డు నిర్మాణం, డ్రైనేజీ నిర్మించాలని దాదాపు పది సంవత్సరాల నుండి వలస పాకల ప్రజలు సుందరయ్య కాలనీ ప్రజలు బొందగుంట ప్రజలు కోరుతున్నారు. ఈ ప్రాంతాల్లో నివసించే ప్రజలు అనేక ఇబ్బందులు పడుతూ ఉన్నారు. ప్రియాంక యజమాని వారు గతంలో రోడ్డు నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు నేటికీ కూడా హామీలు అమలు కాలేదు. తక్షణమే ప్రభుత్వ అధికారులు కలగజేసుకుని రోడ్డు ఇరువైపులా డ్రైనేజీలు నిర్మాణం చేపట్టాలని కోరారు. వలస పాకల గంగరాజు నగరం, మెయిన్ రోడ్డు బీచ్ రోడ్డు వరకు విరువైపులా రోడ్డు వెడల్పు చేయాలని డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని కోరారు. కోరమండల్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో మరొక కొత్త నానో యూరియా పరిశ్రమ నెలకొల్పుతున్నారు . అందులో సివిల్ వర్క్ లో మహిళలకు పనులు కల్పించాలని నివాస ప్రాంత వారికి పని కల్పించాలని కోరిన కానీ పనులు కల్పించట్లేదు. కాంట్రాక్టులను బతిమిలాడి పనిలో పెట్టించవలసిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. గత ప్రభుత్వం రిలీజ్ చేసిన స్థానికులకి 75% పనులు కల్పించాలని జీవోను అమలు చేయాలని మరియు స్థానికంగా నివాస ఉండే వారికి కనీసం 10 శాతం పనులు అయినా కల్పించాలని ప్రభుత్వాలు కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో దుర్గాప్రసాద్, రమణ, సత్తిబాబు,రమణ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# పూలే బడుగువర్గాలకు ఆశా జ్యోతి..

**- మంత్రి కొల్లు రవీంద్ర**
**- ఘనంగా పూలే 199వ జయంతి**

మచిలీపట్నం,ఏప్రిల్ 11,నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో.మహాత్మా జ్యోతి రావు పూలే జీవితం బడుగు,బలహీన వర్గాలకు ఆదర్శనీయం,మార్గదర్శకం అని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లురవీంద్ర పేర్కొన్నారు.మచిలీపట్నంలో నీ టిడిపి కార్యాలయంలో పూలే 199 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ భారత దేశంలో వంద సంవత్సరాల క్రితం ఎటు వంటి పరిస్థితి వుండేదో దాదాపు మనకు తెలుసునని,కానీ 150 సంవత్సరాల క్రితం విద్యా విధానం గురించి మనం ప్రత్యేకంగా మాట్లాడుకోవాల్సిన అవసరం లేదు అని చెప్పారు.కానీ మన సమాజంలో ఉన్న వివక్షతను రూపు మాపటానికి పూలే చేసిన పోరాటం చెప్పుకోదగ్గది అని అన్నారు.బడుగు ,బలహీన వర్గాలకు చదువుకొనే అవకాశం ఏమాత్రం ఉండేది కాదని,దానిని రూపు మాపటా నికి పూలే,సావిత్రి భాయి పూలే చేసిన ఉద్యమాలు



గొప్పవని కొనియాడారు.చదువుద్వారానే బడుగులు ఉన్నత స్థానానికి ఎదగ గలరని దశాబ్దాల క్రితమే చాటి చెప్పిన మహనీయుడు అని అభినందించారు.ఆయన చేసిన కృషి ఫలితంగా నేడు అట్టడుగు వర్గాల ప్రజలు ఉన్నత స్థానానికి ఎదిగారని గుర్తు చేశారు.ఆయన ఎప్పటికీ మహనీయుడేనని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి బి.సి.నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు..

కాకినాడ, ఏప్రిల్ 11 (నిజం ప్రతినిధి):భారతదేశంలో ఉన్న మహా నాయకులందరికీ ఆదర్శంగా నిలిచిన గొప్ప వ్యక్తి మహత్మా జ్యోతీరావ్ పూలే అని కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి అన్నారు. మహాత్మా జ్యోతిరావ్ పూలే 199 వ జయంతి ని పురస్కరించుకుని శుక్ర వారం స్థానిక జీజీహెచ్ సెంటర్ లోని ఆయన విగ్రహానికి జిల్లా కలెక్టర్షన్మోహన్ సగిలి, ఎంపీ సానా సతీష్ , ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, కాకినాడ స్మార్ట్ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు(కొండబాబు), వివిధ సంఘాల నాయకులు, పలువురు ప్రముఖులు పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే 199 వ జయంతి వేడుకలు జిల్లాలో ఘనంగా జరుపు కుంటున్నామన్నారు. సుమారుగా రెండు వందల సంవత్సరాల తర్వాత కూడా ఒక వ్యక్తిని గుర్తు చేసుకుంటూ జయంతి వేడుకలు జరుపుకుటున్నామంటే ఆయన ఎంత గొప్ప వ్యక్తో మనం తెలుసుకో వచ్చునన్నారు. జ్యోతిరావు పూలే స్ఫూర్తిని తీసుకొని యువత ముందుకు నడవాలని ఆయన సూచించారు. వెనుకబడిన వర్గాల విద్య కోసం, మానవ హక్కుల కోసం మహాత్మా జ్యోతి పూలే ఎంతో పోరాడారని ఆయన తెలిపారు. అత్యంత వెనుకబడిన కులాల వారి ని అభివృద్ధి పరిచేందుకు పూలే ఎంతగానో కృషి చేశారని కలెక్టర్ తెలిపారు.పార్లమెంట్ సభ్యులు సానా సతీష్ మాట్లాడుతూ భారతదేశంలో ఉన్న మహా నాయకులందరికీ ఆదర్శంగా నిలిచిన గొప్ప వ్యక్తి మహత్మా జ్యోతీరావ్ పూలే అని ఆయన తెలిపారు. మహాత్మ జ్యోతిరావు పూలే అడుగుజాడల్లో రాష్ట్ర ప్రభుత్వం నడుస్తూ ఈరోజు 513 మంది లబ్ధిదారులకు వివిధ స్వయం ఉపాధి పథకాల కింద రుణాలు అందించడం జరిగిందని ఆయన తెలిపారు.కాకినాడ స్మార్ట్ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు ( కొండబాబు) మాట్లాడుతూ మహిళలకు విద్య ఎంతో అవసరమని అందరూ మాట్లాడుకుంటున్నా సమయంలో తన భార్యకు ముందుగా విద్యనందించి ఆమె ద్వారా మహిళల విద్య వ్యాప్తికి ఎన్నో సంస్థలు ఆయన స్థాపించారన్నారు. రెండు వందల సంవత్సరాల క్రితమే బడుగు



బలహీనల వర్గాల అభ్యున్నతికి సామాజిక న్యాయం అనే కొత్త ఆలోచన విధానాన్ని తీసుకువచ్చారన్నారు. ఏ జాతి వల్ల భేదాలు రాకూడదని ఆయన సంకల్పించారన్నారు. ఈనాటికి ఆయన స్ఫూర్తిని తీసుకొని ముందుకు నడవాల్సిన బాధ్యత మనందరిపైన ఉందని ఆయన తెలిపారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అందరూ కృషి చేయాలన్నారు. బడుగు బలహీన వర్గాల కొరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ,మహాత్మా జ్యోతిరావు పూలే ఎంతగానో కృషి చేశారని వారిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు నడవాలని ఆయన అన్నారు. సమాజంలో అసమానతలు తోలగడానికి పూలే ఎంతో శ్రమించారని ఆ దిశగా ప్రభుత్వం అసమానతలు తొలగించేందుకు , సమాజంలో అందరూ సమానంగా జీవించే విధంగా కృషి చేస్తుందని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా బీసీ కార్పొరేషన్, కాపు కార్పొరేషన్, ఈ బీ సీ కార్పొరేషన్ ద్వారా 513 మంది లబ్ధిదారులకు వివిధ వ్యాపారాలు చేసుకునేందుకు 11 కోట్ల 86 లక్షల 44 వేల రూపాయల రుణాలను చెక్కు రూపంలో అందజేశారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమాధికారి ఎం.లల్లి, బీసీ కార్పొరేషన్ ఈడీ అద్దంకి శ్రీనివాసరావు, ఆంధ్రప్రదేశ్ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్లు, ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య సంఘం డైరెక్టర్, బీసీ సంక్షేమ సంఘాల నేతలు , బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల విద్య కోసం పోరాడిన గొప్ప సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే...

**- పసుమర్తి వనజ**

బాపట్ల (నిజం చెపుతాం) దేశంలోనే తొలి బాలికా పాఠశాలను ప్రారంభించి మహిళల విద్య కోసం పోరాడిన గొప్ప సంస్కర్త, సమాజం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే 198వ జయంతి కార్యక్రమం శు క్రవారం ఘనంగా నిర్వహించారు.మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనం గా జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భ మాట్లాడుతూ సమాజంలో మూఢనమ్మకాలు,అంధవిశ్వాసాలతో నలిగిపోతూ అణగారిన బడుగు బలహీన వర్గాలకు మహాత్మా జ్యోతిరావు పూలే కొత్తదారి చూపించటంతో పాటు, చేయి పట్టి నడిపించారన్నారు.విద్య అనేది ప్రతి ఒక్కరి హక్కు అని చాటిచెప్పారని వారి సేవలను కొనియాడారు.. భారతదేశంలో సామాజిక సంస్కరణ ఉద్యమానికి బీజం వేసిన మొదటి మహొన్నతుడు మహాత్మా జ్యోతిరావు పూలే




అని ఆ మహనీయుడి అడుగుజాడల్లో అందరూ కొనసాగుదామని పసుమర్తి వనజ తెలిపారు

# వైద్య వృత్తి చాలా పవిత్రమైనదని జనసేన పార్టీ చిలకలూరిపేట సమన్వయకర్త తోట రాజ రమేష్

చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) ఏప్రియల్: 11చిలకలూరిపేట పట్టణంలోని సుబ్బయ్య తోట నందు డాక్టర్. ఉమాస్ హెూమియో క్లినిక్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై రాజా రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిలకలూరిపేట ప్రజలకు హెూమియో వైద్య సేవలు అందించటానికి



డాక్టర్ ఉమాదేవి గారు పట్టణంలో హాస్పిటల్ ను ప్రారంభించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో హెూమియో వైద్యులు చుక్క రత్న మన్మోహన్, ఓవి రమణ, ఏవిపి యాక్సిస్ బ్యాంక్, గుంటూరు-ఒంగోల్ క్లస్టర్ . లీల హరికృష్ణ పాల్గొన్నారు.

# రామారావు చిత్రపటానికి పూలమాల అర్పించిన: శాసన మండల సభ్యులు మర్రి రాజశేఖర్



చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) ఏప్రియల్:11 చిలకలూరిపేట మండలం గోపాళంవారిపాలెం వాస్తవ్యులు న్యాయవాది నన్నెబోయిన శ్రీనివాసరావు తండ్రి రామారావు గత నెల 28న స్వర్గస్తులైనారు. ఈరోజు వారి పెద్దకర్మ సందర్భంగా వారి చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్... ఈ నివాళి కార్యక్రమంలో వారి వెంట నల్లపునేని రామాంజనేయులు , మానుకొండ బాలయ్య, కొప్పాకు నాగేశ్వరరావు, గోపాలం శివ సాగర్ బాబు, గోపాలం రమేష్, గోపాలం నాగేశ్వరరావు ,యానాల వేణు బాబు తదితరులున్నారు

# బీసీలకు 52%రిజర్వేషన్ కల్పించాలని ధర్నా...



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) ఏప్రిల్ 11:-బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాల ప్రకారం కాకినాడ జిల్లాల బీసీలకు చట్టసభల్లో 52 శాతం రిజర్వేషన్ కల్పించాలంటూ పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు ఎం సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో సంఘాలను, నాయకులను కలుపుకొని బీసీ సమరభేరి పేరుతో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు పంపన రామకృష్ణ బాధ్యత తీసుకోగా బీసీ సంఘ నాయకులు చొల్లంగి వేణుగోపాల్, బహుజన నాయకులు అయినవిల్లి నారాయణ గౌడ్, 93 బిసి కులాల అధ్యక్షులు మాకినీడి భాస్కర్ గణేష్, బీసీ సంఘ నాయకులు పప్పు దుర్గా రమేష్, సామాజిక న్యాయ సాధన సమితి అధ్యక్షులు కోరుకొండ భానుమతి, దళిత సంఘ నాయకులు పండు అశోక్ కుమార్, తోటి చెంగల్ రావు, బహుజన్ సమాజ్ పార్టీ కాకినాడ జిల్లా కమిటీ ముఖ్య పాత్ర పోషించగా అన్ని నియోజకవర్గాల ఇన్చార్జిలు అధ్యక్షులు ఆయ నియోజకవర్గాల కార్యకర్తలు నాయకులతో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా ఇన్చార్జ్ సబ్బరపు అప్పారావు, కాకినాడ జిల్లా జనరల్ సెక్రెటరీ కందవల్లి లోవరాజు, జిల్లా కన్వీనర్ ప్రత్తిపాటి బుల్లి రాజు, జిల్లా ట్రెజరర్ సాధనాల రాజు, ప్రత్తిపాడు నియోజకవర్గ అధ్యక్షులు అపురూప్, కాకినాడ సిటీ అధ్యక్షులు బుంగ చక్రవర్తి, కాకినాడ జిల్లాలోని ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువత మెగా జాబ్ మేళాను సద్వినిగించుకోవాలి

కాకినాడ, ఏప్రిల్ 11 (నిజం ప్రతినిధి):నిరుద్యోగ యువత మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి సూచించారు. శుక్రవారం పెద్దాపురం పట్టణంలోని ఎస్ ఆర్ వి బి ఎస్ ఏ బి మహారాణి కాలేజ్ నందు వికాశ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గంలో ఒక మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నిరుద్యోగులు ఈ జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు . ఈ జాబ్ మేళాలో ఉద్యోగం రాకపోయినా నిరుత్సాహం పడక మరల బాగా ప్రిపేర్ అయ్యి వచ్చేసారి నిర్వహించే జాబు మేళాకు హాజరై ఉద్యోగం సంపాదించాలని ఆయన సూచించారు. ఈరోజు సుమారు 35 ఎం ఎన్ సి కంపెనీల నుండి 1121 ఉద్యోగ అవకాశాలకు గాను మెగా జాబ్ మేళాను నిర్వహించడం జరిగిందని తెలిపారు. రాజ్యసభ సభ్యులు సానా సతీష్ మాట్లాడుతూ గత తొమ్మిది నెలల్లో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో సుమారు పదివేల ఉద్యోగాలు ఇవ్వడం చాలా మంచి పరిణామమని ఆయన అన్నారు. ఈరోజు ఇక్కడకు ఉద్యోగాలు ఇవ్వడానికి వచ్చే కంపెనీలలో మీరు ఏ రంగానికైతే సూటవుతారో ఆ రంగం ఎంచుకొని ఆ కంపెనీలో ఉద్యోగాలు సంపాదించాలని ఆయన సూచించారు. నిరుద్యోగ యువతకు మూడు నెలలు శిక్షణ ఇచ్చి వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసిందని ఆయన తెలిపారు. ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం మాట్లాడుతూ సామాజిక న్యాయం, మహిళల విద్య గురించి నిరంతరం పోరాడిన మహనీయుడు మహాత్మ జ్యోతి రావ్ పూలే అని ఆయన జయంతి రోజున ఇటువంటి జాబ్





మేళాలు నిర్వహించుకోవడం శుభ పరిణామమని ఆయన అన్నారు . రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చదువుకున్న ప్రతి నిరుద్యోగ యువతకు వారి అర్హతలు, సామర్థ్యం మేరకు ఉద్యోగాలు కల్పించాలని కృత నిచ్చయం తో ఉందని ఆయన తెలిపారు. ఇప్పటికే యువతలో నైపుణ్యం పెంపొందించేందుకు స్కిల్ డెవలప్మెంట్ పథకాన్ని ప్రారంభించడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చిన్నరాజప్ప మాట్లాడుతూ ఈ వికాస ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాలో అర్హులందరూ ఉద్యోగాలు సంపాదించుకోవాలని ఆయన అన్నారు. ఉద్యోగం రానివారు నిరాశ చెందవద్దని అర్హత ఉన్న నిరుద్యోగులు అందరకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ఈ ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని ఆయన అన్నారు . పెద్దాపురం నియోజకవర్గంలో వివిధ కంపెనీలలో 20 వేల మంది ఉద్యోగాలు చేస్తున్నారని ఆయన అన్నారు . ఇదే కాకుండా నాలుగు ఐదు కంపెనీలతో ఉద్యోగాల కల్పనకు మాట్లాడి ఏర్పాట్లు చేయడం జరిగిందని ఆయన తెలిపారు . ఈరోజు 35 కంపెనీలు వచ్చాయని సుమారు 1100 మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఉద్యోగం వచ్చినవారు కచ్చితంగా ఉద్యోగం చేయాలని అంతే కాకుండా ఉద్యోగం మధ్యలో మానేస్తే ఉద్యోగం అవసరం ఉన్నవారికి ఉద్యోగం రాకుండా పోతుందని తద్వారా ఉద్యోగం అవసరం ఉన్నవారు ఇబ్బందులు పడతారని ఆయన సూచించారు. ఈ కార్యక్రమాన్ని కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి, రాజ్యసభ సభ్యులు సాన సతీష్ బాబు, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చిన్న రాజప్పకౌడా చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు, పెద్దాపురం ఆర్డీవో శ్రీ రమణి, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొని జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలను వేసి జ్యోతి ప్రజ్వలన చేసి ఈ మెగా జాబ్ మేళా కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వివిధ కంపెనీ హెచ్ ఆర్ లు , అధిక సంఖ్యలో నిరుద్యోగులు పాల్గొన్నారు.

# విజయవంతంగా బి.సి.జన గణన జరిపించడమే మహాత్మా జ్యోతి రావు పూలే కు అందించే నిజమైన జయంతి కానుక

### - చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ.

చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) ఏప్రియల్: 11బలహీన వర్గాల కులగణన జరిపి జనాభా దామాషా ప్రకారం ప్రభుత్వ ఫలాలు ఫలితాలు నిష్పాక్షికంగా అందించడమే మహాత్మ జ్యోతిరావు పూలే కి మనమందించే నిజమైన జయంతి కానుక అని చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎం రాధాకృష్ణ అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ మాజీ కార్యదర్శి సీనియర్ బీ.సీ నాయకులు ఉప్పుటూరి అనిల్ కుమార్ అధ్యక్షతన ఈరోజు మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమం కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా జరిగింది. అనంతరం గడియార స్తంభం సెంటర్లో గల పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి జయంతి జేజేలు పలికారు. ఈ సందర్భంగా ఉప్పుటూరి అనిల్ కుమార్ మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో మెజారిటీ ప్రజలు బలహీన వర్గాలకు చెందిన వారైనప్పటికీ ప్రభుత్వ ఫలాలు ఫలితాలలో సరైన న్యాయం, సమన్యాయం జరగటం లేదని అందుకు కారణం కులగణన జరగకపోవడమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎం రాధాకృష్ణ మాట్లాడుతూ 52 శాతానికి పైగా ఉన్న బీసీలకు అన్ని విషయాలలో అన్యాయమే జరుగుతుందని దానికి పరిష్కార మార్గం బిసి జనగణన చేపట్టడం ఒక్కటే మార్గమని రాహుల్ గాంధీ భావించి బిసి కులగణన కోసం ఓబీసీ ప్రధాని అని చెప్పుకునే నరేంద్ర మోడీ మీద పోరాటం చేస్తున్నారని అన్నారు. దేశభక్తితో జనగణమన పాడే ప్రతి భారతీయుడు రాహుల్ గాంధీ నాయకత్వంలో కులగణన కోసం పోరాడాలని రాధాకృష్ణ పిలుపునిచ్చారు. ఎస్సీ, ఎస్టీ ల కులగణన జరిపి వారి ప్రయోజనాలు కాపాడుతున్నట్లే ఓబీసీ కులగణన కూడా చేపట్టి వారికి కూడా సామాజిక న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఓబీసీ కులగణన చేపట్టడంలో అభ్యంతరం ఏమిటో తెలియజెప్పాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీని ఎన్డీఏ కూటమి పాలకులను రాహుల్ గాంధీ ప్రశ్నిస్తుంటే సమాధానం చెప్పలేక తప్పించుకుంటున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రాహుల్ గాంధీ ఆదేశం మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కులగణన చేపట్టి అన్ని వర్గాలకు జనాభా ప్రాతిపదికన న్యాయం చేసే ప్రయత్నం చేసి దేశానికి ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా బి.సి జనగణన చేపట్టి ఓబీసీ వర్గాలకు న్యాయం చేయాలని కేవలం జయంతి రోజు విగ్రహాలకు పూలమాలలు వేయడం జేజేలు పలకడంతో పూలే గారి ఆత్మ శాంతించదని అన్నారు. పూలే ఏ వర్గాల సంక్షేమం కోసం, అభ్యుదయం కోసం పోరాడారో ఆ వర్గాలకు న్యాయం చేయడమే వారి కందించే ఘనమైన నిజమైన నివాళి అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమాలలో రాష్ట్ర కాంగ్రెస్ మైనారిటీ సెల్ కార్యదర్శి షేక్ నసురుద్దీన్ పల్నాడు జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చే రెడ్డి శ్రీరామిరెడ్డి చిలకలూరిపేట రూరల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మద్దాలి శ్రీనివాసరావు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కాటూరి కోటేశ్వరరావు యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కారుచోల స్వప్న కుమార్ చిలకలూరిపేట మండల కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు షేక్ ఖాజాబుడే బీసీ నాయకులు కొండెబోయిన శ్రీనివాసరావు మేకపోతుల రవి అన్నపురెడ్డి వెంకటేశ్వర్లు మార్టూరు శ్రీనివాసరావు కుంచాల ఆంజనేయులు, కోవూరి రాజా, నాయి బ్రాహ్మణ సంఘం నాయకుడు ఏడు కొండలు పెదలంక





వెంకటేశ్వర్లు కాళంగి శ్రీనివాసరావు మదర్ తెరిసా ఆటో రిక్షా యూనియన్ నాయకులు రాజు వారి మిత్ర బృందం, కాంగ్రెస్ పార్టీ నాయకులు యప్పాల అంజిరెడ్డి మిరియాల వెంకటరత్నం దాసరి శ్యాంబాబు, రెడ్డెం నర్సిరెడ్డి మైనారిటీ నాయకులు షేక్ , షేక్ మహమ్మద్ రఫీ, షేక్ షేర్ హసన్ షేక్ బుడ్డే సాహెబ్ సయ్యద్ ఖాజా, జంగాలపల్లి రామకృష్ణ డి పుల్లయ్య పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# జైలు కి వెళ్లిన వాళ్ళు కూడా నీతులు చెబుతున్నారు

### - కవితకు పవన్ కళ్యాణ్ పేరు ఉచ్చరించే అర్హత కవితకు లేదు
### - కవిత వెంటనే పవన్ కళ్యాణ్‌కు బహిరంగ క్షమాపణ చెప్పాలి



చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) ఏప్రియల్:11చిలకలూరిపేట:ఒకే గూటి పక్షులు ఒకేలా వ్యవహరిస్తాయనటానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌పై బీఆర్ ఎస్ నాయకురాలు కల్వకుంట కవిత చేసిన వాఖ్యలే నిదర్శనమని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి అన్నారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ జైలు కెళ్లి బెయిల్‌పై వచ్చిన వైసీపీ అధినేత జగన్‌కు, లిక్కర్ స్కామ్‌లో జైలులో ఉండి వచ్చిన కవిత కితాబు ఇవ్వడం వరకు బాగానే ఉందని, ఇదే సమయంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ అధినేత పవన్ కళ్యాణ్ మహిళలకు ఇచ్చే గౌరవం రీత్యా కవిత విషయంలో జనసైనికులు సంయమనం పాటిస్తున్నారని వెల్లడించారు. కవిత వెంటనే పవన్‌కళ్యాణ్ కు బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కవితకు పవన్ కళ్యాణ్ పేరేత్తే అర్హత లేదు..జనసేన పార్టీ సుదీర్ఘ ప్రయణంలో సాహసాలు, పోరాటాలు, త్యాగాలతో నిండి ఉందని, ఎన్ని రకాలుగా ఇబ్బందులుకు గురి చేసినా తొలకని, బెదరని పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పోరాట పటిమ ఇమిడి ఉందని వివరించారు. పవన్ కళ్యాణ్ తాను నమ్మిన ఆశయాన్ని ఆచరిస్తూ, రాజకీయాల్లో నూతన వరవడిని ప్రవేశపెట్టారని, నిత్యం జనసైనికులను క్షమశిక్షణ గలిగిన సైనికుల్లా తయారు చేశారని చెప్పారు. భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలను గౌరవిస్తూ, మహనీయుల అడుగుజాడల్లో నడుస్తూ, జనసైనికులను నడిపిస్తూ దేశంలోనే కొత్త చరిత్ర సృష్టించారని వెల్లడించారు. జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ దమ్మున రాజకీయ నేత అని, అందుకే తాము నమ్మిన సిద్దాంతాన్ని, ఆశయాలను బహాటంగా చెబుతున్నారని బాలాజి వెల్లడించారు. ప్రజల కోసం, ప్రజల సమస్యల సాధన కోసం అనునిత్యం పాటుపడుతున్నారని పేర్కొన్నారు. కేసీఆర్ కూతురిగా వారసత్వ రాజకీయాలతో నెట్టుకొస్తున్న కవిత.. తండ్రి వారసత్వంలో ప్రజలు తిరస్కరించిన జగన్‌ను పొగుడుతారని, పవన్ కళ్యాణ్ పేరేత్తే అర్హత కూడా కవితకు లేదన్నారు. రాజకీయల్లో తీవ్ర అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న కవిత, నిత్యం ప్రజలతో మమేకమై ప్రజా సేవలో తీరకలేకుండా ఉన్న పవన్‌కళ్యాణ్‌ను విమర్శించే అర్హత ఉందా అని ప్రశ్నించారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్పెషల్ ఇమునైజేషన్ కార్యక్రమం ఏర్పాటు:

తంగళ్లపల్లి, ఏప్రిల్ 11, (నిజం చెపుతాం) తంగళ్ళపల్లి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల అధికారులతో కలిసి స్పెషల్ ఇమునైజేషన్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందిఈ సందర్భంగా వైద్యాధికారి ఎండి ఆఫీజా మాట్లాడుతూ ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు, ఇతర కారణాలతో ఇప్పటి వరకు టీకాలు వేయించుకొని పిల్లలకు, దూర ప్రాంతాల నుండి బతుకు దెరువు కోసం వచ్చిన వారి పిల్లలకు 26 ఏప్రిల్ నుండి ఏప్రిల్ 28 వరకు, మే 21 నుండి మే 28 వరకు, జూన్ 23 నుండి 30వ తేదీ వరకు స్పెషల్ డ్రైవ్ ద్వారా వాక్సినేషన్ చేయడం జరుగుతుందని తెలియ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధికారి మీర్జా హమ్మద్ బిగ్, మండల విద్యాధికారి భూక్యా రాజు, తంగళ్ళపల్లి, చీర్లవంచ, నేరళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య అధికారులు



అంగన్వాడి సూపర్వైజర్లు, టీచర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వాక్ఫ్ సవరణ చట్టం రద్దు చేయాలని ముస్లింల నిరసన

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 11, (నిజం చెపుతాం)కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త సవరణ చట్టాన్ని రద్దు చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని జామా మసీదులో శుక్రవారం ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మసీద్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ జహంగీర్ మాట్లాడుతూ..ఇటీవల పార్లమెంట్ ఆమోదం పొందిన సవరణ చట్టం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. వాక్ఫ్ కు సంబంధించిన భూములు ముస్లిం పెద్దలు కోటీశ్వరులు దానాలుగా ఇచ్చిన భూములు అని అన్నారు. ఇట్టి భూములు



దాన ధర్మాలుగా వచ్చిన భూములని, ట్రస్టుల ద్వారా, సొంతంగా కొనుగోలు చేసిన భూములని అన్నారు. వాక్ఫ్ సవరణ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు లాల్ మహమ్మద్ , కోశాధికారి లారీ అహ్మద్, ఉపాధ్యక్షులు డీలర్ బాబా, సలహాదారులు డాక్టర్ అహ్మద్, జాఫర్ షరీఫ్, ఖాదర్, చాంద్ పాషా, ముజఫర్, మాజిద్, రఫీక్, ఇర్ఫాన్, రిజ్వాన్, ఆసిఫ్,అంజద్, తాజ్, ఇమామ్, తబ్రేజ్, జీశాన్, సోహేల్, జహంగీర్ తో పాటు 200మంది పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలు

తంగళ్లపల్లి ఏప్రిల్11, (నిజం చెపుతాం) తంగళ్ళపల్లి మండల కేంద్రంలో గల బిఆర్ఎస్ పార్టీ బీసీ సాధికారికా సంఘం తెలంగాణ జాగృతి సంయుక్త నిర్వహణలో జ్యోతిబాపూలే జయంతి ఉత్సవాలు మండల అధ్యక్షుడు కందుకూరి రామ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. 19వ శతాబ్దంలో బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతిగా అవతరించిన మహాత్మా జ్యోతిబాపూలే చిరస్మనీయుడని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గజ బింకర్ రాజన్న అన్నారు . బడుగు బలహీన వర్గాల చైతన్యం కోసం విద్య ఉద్యోగ సామాజిక రంగాల రాణించాలంటే విద్యనే ముఖ్య కారణమని ఆయన గ్రహించాడు. అందుకోసం ఆయన భార్య అయిన సావిత్రి బాపూలే విద్యను నేర్పించి తొలి మహిళ ఉపాధ్యాయునిగా తీర్చి దిద్దాడు. మహారాష్ట్రలోని చాలా గ్రామాల్లో రాత్రి పూట మధ్యాహ్నం పూట ఎన్నో పాఠశాలను బలహీన వర్గాల అయితేనేమి మహిళలకు, విద్యను నేర్పించి విద్యావేత్తగా రాణించాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బండి దేవేందర్ యాదవ్, ఉపాధ్యక్షులు తిరునహరి




బాను మూర్తి, జాగృతి యువజన విభాగం మండల ప్రధాన కార్యదర్శి నేరెళ్ల అనిల్ గౌడ్, నాయకులు జంగాపల్లి బిక్షపతి, బండి జగన్, పరకపెల్లి తిరుపతి, గాలిపల్లి బలరాం తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన సన్న బియ్యంను రేషన్ కార్డుదారులు సద్వినియోగం చేసుకోవాలి

**- మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 11 (నిజం చెపుతాం)శుక్రవారం అమరచింత మండలం నాగర్ కడమూల్ గ్రామంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జీ వెంకటేశ్వర్లు తో కలిసిమక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఓ సన్న బియ్యం లబ్ధిదారుల కుటుంబాన్ని సందర్శించి, వారి ఇంట్లోనే ప్రభుత్వం ఉచితంగా అందించిన సన్నబియ్యంతో వండిన భోజనాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అందించే నాణ్యమైన సన్న బియ్యంను రేషన్ కార్డుదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేదలు కూడా నాణ్యమైన ఆహారం తినాలనే ఆలోచనతోనే ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని తీసుకు వచ్చిందని, ప్రజలు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అనంతరం వారు గ్రామంలో ఉన్న రేషన్ షాపును అదనపు కలెక్టర్ సందర్శించి రేషన్ కార్డుదారులకు సక్రమంగా రేషన్ పంపిణీ చేయాలని సూచించారు. మండలంలోని నాగల్ కడ్మూర్ మరియు పామిరెడ్డి పల్లి గ్రామాలలోని



రైతువేదికలలో మహిళా సంఘాల (ఐకేపీ) ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు.కల్లు గీత సంఘం ఛైర్మన్ నాగరాజు గౌడ్, ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

# అపెరల్ పార్క్ లో యూనిట్‌ను ప్రారంభించిన మంత్రులు

**- యూనిట్ లో ఉత్పతి ప్రక్రియ విధానాన్ని పరిశీలన**

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 11, (నిజం చెపుతాం)సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని అపెరల్ పార్క్ లో పంక్చుయేట్ వరల్డ్ ప్రైవేట్ లిమిటెడ్( టెక్స్ పోర్ట్) యూనిట్ ను శుక్రవారం పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తదితరులు ప్రారంభించారు. ఈ సందర్భంగా శిలాఫలకాన్నీ ఆవిష్కరించారు. యూనిట్లోని ఉత్పత్తి ప్రక్రియను పరిశీలించారు. అనంతరం యూనిట్లోని ఉద్యోగులతో ముచ్చటించారు. కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బీ గితె, అధికారులతో కలిసి మంత్రుల పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు.



# హనుమాన్ జయంతి సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు

**- శోభయాత్ర ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి**
**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్**


ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 11 (నిజం చెపుతాం)హనుమాన్ జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ జిల్లా ప్రజలకు హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. వనపర్తి జిల్లా పరిధిలో హనుమాన్ శోభాయాత్రలు నిర్వహించడం జరుగుతుందని అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజలంత ప్రశాంత వాతావరణంలో హనుమాన్ జయంతి ఉత్సవాలు నిర్వహించుకోవాలని ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు.హనుమాన్ శోభాయాత్ర సంబంధించి కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశామన్నారు. అవసరమైన చోట ప్రధాన చౌరస్తాల్లో పోలీస్ పికెట్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని పోలీసు అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని ఎస్పీ తెలిపారు. సీసీ కెమెరాల ద్వారా నిఘా ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ నుంచి మానిటర్ చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. అలాగే సోషల్ మీడియాలో రూమర్లు పోస్ట్ చేసే వారిపై నిఘా ఉంచామన్నారు. సామాజిక మాధ్యమాల్లో ఎవరైనా అనవసరమైన పోస్టులు చేసిన ఒకరిని కించపరిచే విధంగా సోషల్ మీడియాలో వైరల్ చేస్తే ఆలంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.జిల్లా పరిధిలో సమస్యాత్మక ప్రాంతాలపై నిఘా ఉంచి, ర్యాలీ జరిగే సమయంలో వీడియో రికార్డింగ్ చేయాలని



పోలిసు అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు.హనుమాన్ శోభాయాత్ర జరిగే సమయంలో ట్రాఫిక్ జామ్ కాకుండా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ డైవర్షన్ చేయాలని అని ఎస్పీ తెలిపారు. పోలీస్ అధికారులు సిబ్బంది తమకు కేటాయించిన స్థలంలో విధులు నిర్వర్తిస్తూ అప్రమత్తంగా ఉండాలని ఎస్పి తెలిపారు.హనుమాన్ జయంతి ర్యాలీ నిర్వహించే సమయంలో యువకులు సమన్వయం పాటించాలని ఉత్సవ కమిటీ నిర్వాహకులు వాలంటీర్లను ఏర్పాటు చేసుకొని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని మరియు పోలీస్ వారికి సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ప్రజలు అత్యవసర సమయంలో సంబంధిత లోకల్ పోలీసులకు లేదా డయల్ 100 కు సంబంధిత పోలీసు అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

# మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలు

తంగళ్లపల్లి, ఏప్రిల్ 11, (నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండల కేంద్రంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు ప్రవీణ్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు. ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నరసింహ గౌడ్, డైరెక్టర్లు,లింగాల భూపతి, బైరినేని రాము, పెద్దూరి తిరుపతి, ఆసాని సత్యనారాయణ రెడ్డి, పొన్నం లక్ష్మణ్, ఇటుకల మహేందర్, బండి పరుశురాం, మోర కిరణ్,కందుకూరి మనోజ్, కొడం శ్రీను, తదితరులు పాల్గొన్నారు.




# సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించిన జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 11 (నిజం చెపుతాం)శుక్రవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలను జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ఘనంగా నిర్వహించారు. మహాత్మ జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ .. 'మహాత్మా జ్యోతి రావు పూలే మహారాష్ట్రలో పేద కుటుంబంలో జన్మించి అంటరాని తనం, కుల వ్యవస్థ నిర్మూలనకు కృషి చేశారని, ప్రజలందరికీ సమాన హక్కులు ఉండాలనీ తలచి మహిళలకు సైతం విద్య ఉండాలనీ మొదటి సారిగా వారి హక్కులకై పోరాడిన గొప్ప ఉద్యమ కారుడు, సామాజిక తత్వవేత్త మరియు సంఘ సేవకుడు మహాత్మా జ్యోతి రావు పూలే అనీ అన్నారు మరియు ఆయన ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిగా నిలిచాయాని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు సాయుధ దళ అదనపు ఎస్పీ, వీరారెడ్డి ఏ.ఓ శ్రీమతి.




సునందన, స్పెషల్ బ్రాంచ్ సిఐ, నరేష్, డిసిఆర్బి సిఐ, రవిపాల్, రిజర్వ్ ఇన్స్పెక్టర్, శ్రీనివాస్, మరియు ఎసైలు పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నియంత్రణ కొరకై యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ల్యాబోరేటరిని ప్రారంభం..

**- జిల్లాలో డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టాలి**
**- మత్తుకు బానిసలుగా మారి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు**
**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 11 (నిజం చెపుతాం)జిల్లా వ్యాప్తంగా మాదకద్రవ్యాలను పూర్తిగా అరికట్టాలని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ అన్నారు.శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ల్యాబ్ ను జిల్లా ఎస్పీ రావుల గిరిజన ఐపిఎస్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లాలో మాదకద్రవ్యాలు, వాటి కార్యకలాపాలపై దృష్టి సారించాలని. మాదక ద్రవ్యాల నియంత్రణ కోసం ల్యాబ్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. డ్రగ్స్ వల్ల సమాజంలో యువ శక్తి విచ్ఛిన్నం అవుతుంది. డ్రగ్స్ మత్తులో దాడులు, నేరాలు పెరుగుతున్నాయి, పోలీసు శాఖ డ్రగ్స్ నిర్మూలనలో పని చేస్తుంది, పౌరులు, ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలి అన్నారు. యువత, విద్యార్థులు దేశ సంపద, దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉన్నది కావున విద్యార్థుల్లో, యువతలో మార్పు రావాలి, డ్రగ్స్ నిర్మూలన కోసం బాధ్యతగా ఉండాలి అని కోరారు. డ్రగ్స్ వినియోగం వల్ల శరీరంలో శక్తి తగ్గుతుంది, మంచి భవిష్యత్తును కోల్పోతారు అన్నారు. సమాజంలో చెడ్డపేరు వస్తుంది అన్నారు. గంజాయి, కొకైన్, హెరాయిన్ లాంటి



మాదకద్రవ్యాల వల్ల అన్ని కోల్పోతారు అన్నారు, ఇది మన దేశ యువ శక్తిని నిర్వీర్యం చేస్తుంది అన్నారు. డ్రగ్స్ వినియోగం, రవాణా, సరఫరా చేయడం తీవ్రమైన నేరం అన్నారు. డ్రగ్స్ కు అలవాటు పడిన వారి గురించి సమాచారం ఇవ్వండి వీరికి కౌన్సిలింగ్ ఇస్తాము, వీరిలో మార్పునకు కృషి చేస్తాము అన్నారు. మన సమాజంలో డ్రగ్స్ లేకుండా నిర్మూలించడం మన అందరి బాధ్యత అన్నారు. ల్యాబోరేటరి ఏర్పాటుకు కృషి చేసిన సబ్ ఇన్స్పెక్టర్ అంజద్ ని అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా సాయుధ దళ అదనపు ఎస్పీ, వీరారెడ్డి, స్పెషల్ బ్రాంచ్ సిఐ, నరేష్, సిసిఎస్ సి ఐ, రవిపాల్, ఏ హెచ్ టి యు,ఎస్సై, అంజద్, ఇన్స్పెక్టర్, శ్రీనివాస్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతి బా పూలే దార్శనికత కలిగిన సామాజిక సంఘ సంస్కర్త

**- వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి**


ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 11 (నిజం చెపుతాం)ఏప్రిల్ 11, 1827న మహారాష్ట్రలో జన్మించిన జ్యోతిబాపూలే భారతదేశంలో కుల వివక్షతను, మహిళా విద్యాభివృద్ధిలో కీలక పాత్ర పోషించారని ఎమ్మెల్యే ఆయన సేవలను మననం చేసుకున్నారు.ఆయన తన జీవితాన్ని విద్య మరియు అణగారిన వర్గాల అభ్యున్నతికి, అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలన



కోసం అంకితం చేశారని ఆయన భావితరాల అభ్యున్నతి కోసం చూపిన మార్గాలను ప్రతి ఒక్కరూ అనుసరించాలని ఎమ్మెల్యే సూచించారు.సమాజాన్ని పీడిస్తున్న చెడులపై పోరాడటానికి ఆయన చేసిన కృషికి గుర్తింపుగా ఆయన 63 సంవత్సరాల వయస్సులో మహాత్మా అనే బిరుదును జ్యోతిరావుపూలేకు అందజేశారని ఎమ్మెల్యే వివరించారు.జ్యోతిభా పూలే జయంతి సందర్భంగా ఆయన ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని ఎమ్మెల్యే కోరారు.

# ఇరిగేషన్ ప్రాజెక్టుల భూసేకరణ పనులు వేగవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 11 (నిజం చెపుతాం)శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో భూసేకరణ,భూ నిర్వాసితుల పునరావాస ఏర్పాట్ల పై ఇరిగేషన్, రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.బుద్ధారం పెద్ద చెరువు, గణప సముద్రం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కు సంబంధించిన భూసేకరణ పై ప్రధానంగా చర్చించారు.బుద్ధారం పెద్ద చెరువుకు సంబంధించిన 11.57 ఎకరాల భూమికి వారం రోజుల్లో అవార్డ్ పాస్ చేయాలని అనంతరం వెంటనే ధరణి పోర్టల్ లో నమోదు చేయాలని ఆదేశించారు. చెరువు లోపల అవసరమైన 205 ఎకరాల స్థలానికి సంబంధించి 109 ఎకరాలకు త్వరలో అవార్డ్ పాస్ చేయాలని మిగిలిన 96 ఎకరాలకు సర్వే చేయించాలని ఆర్డీఓ ను ఆదేశించారు. సర్వే అనంతరం గ్రామ సభ ఏర్పాటు చేయాల్సిందిగా సూచించారు.గణప సముద్రం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కు సంబంధించి సర్వే పూర్తి అయిన 18 ఎకరాలకు, మరో 388 ఎకరాల స్థలానికి అవార్డ్ పాస్ చేయించాలని, ఇరిగేషన్ శాఖ తరపున వెంటనే పనులు ప్రారంభించాలని సూచించారు. మిగిలిన 197 ఎకరాలకు సర్వే చేయించాల్సిందిగా సూచించారు. భూములు కోల్పోయిన నిర్వాసితులకు పునరావాస కేంద్రాల్లో మౌలిక వసతుల ఏర్పాటు వేగవంతంగా జరగాలని ఆదేశించారు.అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, ఆర్డీఓ సుబ్రహ్మణ్యం, ఇరిగేషన్ శాఖ కార్యనిర్వాహక ఇంజనీరు డి కేశవరావు మిగతా డీ.ఈలు తదితరులు పాల్గొన్నారు

# నూతన ఎస్.ఈ. వెంకటరమణను సన్మానించిన విద్యుత్ ఉద్యోగులు

నారాయణపేట జిల్లా ప్రతినిధి ఎప్రిల్ 11 ( నిజం చెపుతాం)నారాయణపేట జిల్లా కేంద్రంలో గురువారం నూతన ఎస్.ఈ. వెంకటరమణ ను 1104 యూనియన్ నారాయణపేట డివిజన్ డివిజన్ ప్రెసిడెంట్ మొగులప్ప, డివిజన్ సెక్రెటరీ శ్రీధర్ రెడ్డి, సర్కిల్ వర్కింగ్ ప్రెసిడెంట్ నూనె రఘు , ప్రవీణ్ , జె.ఎల్.ఎం. రవి లు. కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్. ఈ. వెంకటరమణ మాట్లాడుతూ విధినిర్వహణలో తమ వంతు సహకారం అందిస్తామని అన్నారు. నిరంతరం విద్యుత్ కు అహర్నిశలు తమ ఆపరేషన్ సిబ్బంది క్షేత్ర స్థాయిలో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ఫీజఫ్ కాల్ అటెండ్ చేయ్యాటంలో క్షేత్ర స్థాయి ఏ.ఈ. లతో మమేకమై పనిచేస్తారని తమ అభిప్రాయాన్ని ఎస్.ఈ. వెంకటరమణ తో అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్.ఈ. చాంబర్ డి.ఈ. నర్సింగ్ రావు లు ఉన్నారు.

# ఘనంగా కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ...

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 11 ( నిజం చెపుతాంక )శామీరేపేట్ మండలంలోని అంతాయాపల్లి గ్రామంలో ఉన్న ఎస్ ఎన్ ఆర్ పుష్ప కన్వెన్షన్ శుక్రవారం ఉదయం కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం అత్యంత వైభవంగా, విజయవంతంగా నిర్వహించబడింది. పేద కుటుంబాల్లో పెళ్లిళ్లు జరిపేందుకు ఆర్థిక సహాయంగా ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకం ద్వారా అనేక మంది లబ్ధిదారులు చక్కటి మద్దతును పొందుతున్నారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి , మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ,మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి టీపీసీసీ ఉపాధ్యక్షులు వజ్రెష్ యాదవ్, హాజరై లబ్ధిదారులకు స్వయంగా చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "ఈ పథకాలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే కాకుండా, సామాజిక న్యాయాన్ని సాధించడంలో కీలకంగా మారుతున్నాయి" అని పేర్కొన్నారు.పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని లబ్ధిదారులకు మేడిపల్లి మండల ఎం ఆర్ ఓ హాసీనా చేతుల మీదుగా చెక్కులు అందజేయడంలో ప్రముఖంగా పాల్గొన్నవారు బీ బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్,పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి ,






మాజీ మేయర్ అమర్ సింగ్, మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్ మాజీ కార్పొరేటర్లు బీంరెడ్డి నవీన్ రెడ్డి, సుభాష్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అంజిరెడ్డి రెడ్డి, యాసారం మహేష్, బోడిగె కృష్ణ గౌడ్, కవడపు రాంరెడ్డి, కవిడె కుమార్, తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ,"ప్రతి పేద కుటుంబం ఆర్థికంగా నిలదొక్కుకోవాలి అనే సంకల్పంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని ప్రజల ముందుకు తీసుకెళ్లేందుకు మేము పాటుపడుతున్నాం. లబ్ధిదారుల ముఖాల్లో సంతోషాన్ని చూడగలగడం మా ధ్యేయాన్ని నెరవేర్చినట్టు అనిపిస్తోంది. ఈ తరహా సంక్షేమ కార్యక్రమాలకు మద్దతు ఇవ్వడం మనందరి బాధ్యత" అని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలు మండలాల అధ్యక్షులు, మున్సిపల్ అధ్యక్షులు, మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ ప్రభుత్వ కళాశాలలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు..




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 11 ( నిజం చెపుతార ) భారతదేశ ప్రప్రథమ సామాజిక తత్త్వవేత్త, సత్యశోధకుడు, దీనబంధు, విద్యా జ్యోతి, మహాత్మా జ్యోతిబా పూలే జయంతి కార్యక్రమాన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉప్పల్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ అధ్యక్షత వహించగా, ఎన్ఎస్ఎస్ పిఓ జల్దా విశ్వనాథ్ కుమార్, రాజనీతి శాస్త్ర అధ్యాపకులు పి.విజయ్ కుమార్ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ మాట్లాడుతూ కులనిర్మూలన కోసం, స్త్రీ విద్య కోసం పాటుపడిన మహనీయుడుగా కీర్తించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవిప్రసాద్, డా.ఎన్ రాజశ్రీ, డా.జి.తిరుపతయ్య లు ప్రసంగించగా, అకడమిక్ కో ఆర్డినేటర్ కె.గీత, డా.సిహెచ్ సత్యనారాయణ, డా.ఎస్ యమున, డా.వి.శ్రీనివాసరావు తదితర అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆస్కార్ స్విమ్మింగ్ పూల్ ను ప్రారంభించిన రజిత పరమేశ్వర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 11 ( నిజం చెపుతాం) ఉప్పల్ భగాయత్ లోని హెచ్ఎండీఏ లే అవుట్ లో ఏర్పాటు చేసిన ఆస్కార్ స్విమ్మింగ్ పూల్ ను ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి ,పరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. హెచ్ఎండీఏ లే అవుట్ లో తొలిసారిగా ఆస్కార్ స్విమ్మింగ్ పూల్ ను ఏర్పాటు చేశారు. శుక్రవారం ఉప్పల్ కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి ,ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై స్విమ్మింగ్ పూల్ ను ప్రారంభించారు. భగాయత్ లో స్విమ్మింగ్ పూల్ ఏర్పాటుతో ఈ ప్రాంత వాసులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ సందర్భంగా స్విమ్మింగ్ పూల్ యజమాని మేకల కరుణాకర్ రెడ్డి ని కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో మేకల వెంకట్ రెడ్డి ,మేకల రంగ రెడ్డి మేకల వెంకట్ రెడ్డి ,మేకల సంతోష్ రెడ్డి ,మందుముల అంజి రెడ్డి ,ఈగ సంతోష్ ముదిరాజ్ , లింగంపల్లి రామకృష్ణ ,తుమ్మల దేవి రెడ్డి ,మోహన్ నాయక్ ,నాగు నాయక్ ,పాల్గొన్నారు

# చిలక నగర్ లో ఘనంగా జ్యోతిరావ్ పూలే జయంతి వేడుకలు





**- బారాస నాయకుడు పిట్టల నరేష్ ముదిరాజ్,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 11 (నిజం చెపుతార )చిల్కానగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు పిట్టల నరేష్ ముదిరాజ్ ఆద్వర్యం లొ చిల్కానగర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన మహాత్మ జ్యోతిరావు పూలె చిత్రపటానికి స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగిందిఅనంతరం పిట్టల నరేష్ ముదిరాజ్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే భారత దేశంలో ఒక గొప్ప సామాజిక సంఘ సంస్కర్తగా విద్యావేత్తగా రచయితగా ఉద్యమకారుడుగా ఆయన ముఖ్యంగా అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడారని మహిళా విద్యకు పునాదిగా తన భార్య సావిత్రిబాయి పూలేతో కలిసి తొలి బాలికల పాఠశాలను స్థాపించారని ఇది భారతదేశంలో తొలి బాలికల పాఠశాలని ఆయన అన్నివర్గాలకు విద్యను అందించాలన్న సంకల్పంతో పాఠశాలలు గ్రంథాలయాలు స్థాపించారని బాల్యవివాహాన్ని వ్యతిరేకిస్తూ బాలికలకు విద్య అవసరమని ఆయన రచించిన గులాం గిరి అనే గ్రంథం అణగారిన వర్గాలకు స్ఫూర్తిదాయకంగా నిలిచిందని ఆహ్ మా మహనీయుణ్ణి కొనియాడారు..ఈ కార్యక్రమం లో స్థానిక బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అంబటి జగదీష్ ముదిరాజ్ జల్లి మోహన్ పల్లె నర్సింగ్ రావు గుడి మధుసూధన్ రెడ్డి కొంపల్లి రవీందర్ ముదిరాజ్ మాస శేఖర్ ఆకిటి బాల్ రెడ్డి ఎడ్ల పరమేశ్వర్ మాటేటి కైలాసం నేత యండి అఫ్సర్ భాయ్ శనిగరం తిరుమలేష్ కొంపల్లి రాజ్ కుమార్ ప్రతాప్ రెడ్డి గిరెడ్డి జనార్దన్ రెడ్డి సకినాల ప్రసాద్ నేత బండి శ్రీను సదానంద్ చారి మారపాక సాయిలు దాసరి సిద్దయ్య కొంద్ర రాములు నిమ్మనగోటి యాదగిరి పోచయ్య డి పురుషోత్తం రాంనర్సయ్య జిక్కి నర్సింహా రాంచందర్ పొడిశెట్టి కృష్ణ ముస్క అశోక్ దరిపెల్లి ఉపేందర్ కల్వల సంతోష్ పాలమాకుల సురేష్ సీత రాజు యాదవ్ బొబ్బాల నవీన్ రెడ్డి పొట్ట వినోద్ పొట్టోలు రాజు యాసరేని నరేష్ చౌడబోయిన రాజు ఎల్లబోయిన ప్రవీణ్ దాచేపల్లి సాయి కుమార్ బండి లింగన్న తదిరులు పాల్గొన్నారు

# మనిషిని మహోన్నతుడిగా తీర్చేది విద్య ఒక్కటే...





**- మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్**

**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 11 ( నిజం చెపుతార ) మనిషిని మహోన్నతుడిగా తీర్చిదిద్దేది విద్య ఒకటే అని మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.అందరికీ విద్యను అందించేలా కృషిచేసిన మహనీయుడు, తత్వవేత్త, సంఘ సంస్కర్తమహాత్మ జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా సైనిక్ పూరి లో జరిగిన మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన మాట్లాడుతూసమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి, వారి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త, మానవాతావాది పూలే.సామాజిక ఉద్యమాల మార్గదర్శి మహాత్మా జ్యోతిరావు పూలే చదువు లేనిదే జ్ఞానం లేదు, జ్ఞానం లేనిదే పురోగతి లేదు అనే సత్యాన్ని గ్రహించి 19వ శతాబ్దపు తొలినాళ్లలో నిమ్న జాతుల కోసం, మహిళల కోసం దేశంలో మొదటిసారిగా పాఠశాలలను ఏర్పరిచిన మహనీయుడు జ్యోతి రావు పూలే. విద్యావ్యాప్తి ద్వారా కుల వివక్షతను, సాంఘిక దురాచారాలను, మూఢనమ్మకాలను నిర్మూలించేందుకు కృషి చేశారు. కులం పేరుతో తరతరాలుగా అన్ని రకాలుగా అణచివేతలకు వివక్షతలకు గురయిన బడుగు, బలహీన వర్గాలలో ఆత్మస్థైర్యం కల్పించి, వారి హక్కుల కోసం పోరాడి, సాధికారత కోసం కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని అన్నారు. జ్యోతిరావు పూలే అభిమానులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిరావు పూలె జయంతి వేడుకల్లో పాల్గొన్న మందముల పరమేశ్వర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 11 (నిజం చెపుతాం)ఉప్పల్ నియోజకవర్గం కాప్రా,ఏ ఎస్ రావు నగర్ డివిజన్ లలో :మహాత్మా జ్యోతి రావ్ పూలె జయంతి సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి కాప్రా బంజారా కాలనీ వద్ద ఆ మహనీయుడి చిత్రపటానికి ఏ ఎస్ రావు నగర్ జమ్మిగడ్డ వద్ద జోతి రావు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి, మహిళల హక్కుల కోసం, బాలికల చదువుకోసం పోరాటం చేసిన గొప్ప సంఘ సంస్కర్త పూలే అని కొనియాడారు. ఆ మహనీయుడి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి, కేశెట్టి ప్రసాద్, అంజిరెడ్డి, సీతారామ్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ రాజేందర్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పూర్ణయాదవ్, పవన్ కుమార్,పడమటి మల్లారెడ్డి,



బాబురావ్,రాకేష్ యాదవ్, జి సత్యనారాయణ, టి శ్రీహరి, పెద్దినగరాజ్, పెద్దిశ్రీను,నరేందర్ గౌడ్, శివ కుమార్, నాగరాజు, శ్రీధర్ రెడ్డి, సతీష్ యాదవ్, అలీ, సిద్ధిక్, ప్రదీప్,శివ, అజీజ్, శ్రీకాంత్ రెడ్డి, మచ్చ శ్రీకాంత్ గౌడ్, సోంనాధ్,శ్యామ్ చారి, అనిల్, నర్సింహా, బాషా, ప్రశాంత్ గౌడ్, అరుణ్ కిరణ్, బిల్లరవి, ఇమ్రాన్, బాలనర్సింహా, మామిడి శ్రీను, స్వామి, ఉష, భవాని, సంధ్య, రాణి, మీనా, రామలింగం, సందీప్ గౌడ్, ప్రవీణ్, సాహెబ్తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలేజయంతి వేడుకలు

జనగాం జిల్లా ఏప్రిల్ 11(నిజాం చెపుతా %శీ%):మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమం జేరుపోతుల కుమార్ ఆధ్వర్యంలో జనగామ జిల్లా కేంద్రంలో డా. బి ర్ అంబేద్కర్ విగ్రహం వద్ద జ్యోతి రావు పూలే జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పట్టణ మాజీ అధ్యక్షులు కొత్తపల్లి సమ్మయ్య విచ్చేసి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంటరాని.అనగారిన కులాలకు విద్యను అందించిన సంఘసంస్కర్త . అంటరానితనం కులనిర్మూలన వ్యవస్థ దేశంలోనే మొదటిగా బాలికలకు పాఠశాలలు సత్యశోధక్ సమాజ్ ఏర్పాటు చేశారు అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసే వారు ఈ సంఘంలో అన్ని మతాలు అన్ని కులాల ప్రజలు కూడా చేరవచ్చు సామాజిక సంస్కరణ ఉద్యమంలో పూలే ముఖ్యమైన వ్యక్తిగా పరిగణించ బడ్డారు అణగారిన కులాల మహిళల కు విద్యను అందించి వితంతువుల కోసం ఆశ్రమాలు స్థాపించారు విద్య యొక్క విశ్వికరణను సమర్ధించిన సంఘసంస్కర్త అని కొనియాడుత శు భాకాంక్షలు తెలియజేసినారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తాళ్లపల్లి ఎల్లేష్



రోండ్ల ఎల్లారెడ్డి కడారు ప్రవీణ్
సౌమిత్రి రంగన్న
తాటికాయల కొమురయ్య
మెంటే నర్సింగరావు
కొంపెల్లి బిక్షపతి
చింత సుదర్శన్ పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో గాంవ్ చలో కార్యక్రమం

ఊర్కొండ న్యూస్ 11 నిజం చెబుదాం ఊరుకొండ మండలం ఈరోజు ముచ్చర్ల పల్లి రాంరెడ్డి పల్లి. ఊరుకొండ. అభివృద్ధి, సంక్షేమంపై దృష్టి, ప్రజలతో మమేకం.పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా గాంవ్ చలో కార్యక్రమం పార్టీ కేంద్ర కమిటీ పిలుపు మేరకు పాలమూరు జిల్లా ఊర్కొండ (మం) ముచ్చర్లపల్లి, రాంరెడ్డి పల్లి గ్రామాలను సందర్శించిన ఎంపీ డీకే అరుణ.కార్యక్రమంలో భాగంగా ముచ్చర్లపల్లిలో రాత్రి 10 గంటల వరకు పర్యటన ముందుగా ముచ్చర్లపల్లి బూత్ కమిటీ సభ్యులతో సమావేశం స్వచ్ఛ భారత్ లో దేవాలయంలో మొక్కలు నాటే కార్యక్రమం అంతకు ముందు రెడ్డిపల్లి లో పశువైద్యశాల సందర్శించిన ఎంపీ . అరుణ గ్రామ కోర్ కమిటీతో కీలక సమావేశం. ఊరుకొండ మండల కేంద్రంలో బిజెపి పార్టీ నూతన కార్యాలయం మరియు ఐమాక్స్ లైట్ ప్రారంభోత్సవం చేయడం జరిగింది గ్రామంలో నెలకొన్న సమస్యలపై ఆరా, ఫిర్యాదుల స్వీకరణఅపూర్వ స్పందనఎంపీ డీకే. అరుణ చేపట్టిన గాంవ్ చలో ప్రోగ్రాం కు అపూర్వ స్పందన ముచ్చర్లపల్లి, రాంరెడ్డి పల్లి



గ్రామాలలో ఎంపీ . అరుణమ్మ కు ఘనంగా స్వాగతించారు . ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర జిల్లా మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నా

# రాజీవ్ యువ వికాస పథకానికి అర్హులు దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలి





నారాయణపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11 ( నిజం చెప్పుతాం)రాజీవ్ యువ వికాస పథకానికి వీలైనంత ఎక్కువమంది అర్హులు దరఖాస్తులు చేసుకునే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు.

గురువారం రాజీవ్ యువ వికాసం పథకంపై కలెక్టరేట్ లోని మీటింగ్ హాల్ లో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వార్ సంబంధిత శాఖల అధికారులతో రాజీవ్ యువ వికాసం, ఎన్ఆర్ఈజీఎస్, యూనిఫామ్ కుట్టుపని, లోగోస్ డాటా ఎంట్రీ, జీవిత భాగస్వామి పెన్షన్లు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఇతర వెనకబడిన తరగతుల నిరుద్యోగ యువత ఆర్థికంగా ఎదిగేందుకై ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం అమలు ద్వారా జిల్లాలో నిరుద్యోగం తగ్గుతుందన్నారు. అర్హులైన వారు ఈనెల 14 లోపు దరఖాస్తు చేసుకునే విధంగా అధికారులు నిరుద్యోగ యువతకు అవగాహన కల్పించాలన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ క్రింద టార్గెట్ పూర్తి చేయాలన్నారు. ఉదయం ఏడు గంటలకు ఫీల్డ్ లోకి వెళ్లాలని కలెక్టర్ ఆదేశించారు. వరి ధాన్యం తడవకుండా చూడాలని టార్పాలిన్లు సిద్ధం చేయాలన్నారు. లేబర్ ను ఎక్కువగా ఏర్పాటు చేసి ఎఫ్ టి ఓ జనరేట్ చేయాలన్నారు. ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. ఎంపీడీవోలకు గ్రీవెన్స్ వస్తున్నవి వాటిని క్లియర్ చేయాలన్నారు 100% అర్హత గలవారు ఉండాలన్నారు. స్కూల్ యూనిఫార్మ్ కొలతలు తీసుకుని కొట్టాలని ఆదేశించారు. ఆరు ఏడు తరగతుల వాళ్లకు బాయ్స్ పాయింట్స్ కొలతలు ఈనెల 23 లోపు ఇవ్వాలన్నారు. గ్రామాలలో త్రాగునీటి ఇబ్బంది లేకుండా చూసుకోవాలని తెలిపారు. పెన్షన్స్ ఫోకస్ చేయాలన్నారు. ఈ సమావేశంలో జడ్. పి. సి. ఈ. ఓ.డి ఆర్ డి ఓ మొగులప్ప, హౌసింగ్ పి. డి.ఈ. డి. ఎస్. సి. కార్పొరేషన్ అబ్దుల్ ఖలీల్, మైనారిటీ అధికారి రషీద్, ఎం. పి. డి. ఓ. లు. ఎ. పి. ఓ. ఎ. పి. ఎం. లు తదితరులు పాల్గొన్నారు.నా

# హనుమాన్ జయంతి ర్యాలీ ఆర్గనైజర్లతో సీపీ సమావేశం




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 11 (నిజం చెప్పుతాం):– నిజామాబాద్ నగరంలో జరగనున్న హనుమాన్ జయంతి ర్యాలీ ఆర్గనైజర్లతో పోలీస్ కమిషనర్ సాయి చైతన్య గురువారం కమిషనర్ కార్యాలయంలో సమన్వయ సమావేశం నిర్వహించారు. ర్యాలీ సందర్భంగా పాటించాల్సిన నియమ నిబంధనలు వివరించారు. ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా భక్తిశ్రద్ధలతో ఉత్సవం జరుపు కోవాలని ర్యాలీ ఆధ్యాత్మికంగా నిర్వహించుకోవాలని సూచించారు. చట్ట వ్యతిరేకంగా ప్రవర్తిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.

# అపార్ గుర్తింపు నమోదులో నిజామాబాద్ 5వ స్థానం




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 11 (నిజం చెప్పుతాం):– విద్యార్థులకు అపార్ గుర్తింపు నమోదులో %ల్గీదీ% జిల్లా రాష్ట్రంలో 5వ స్థానంలో నిలిచింది. రాష్ట్రంలోని విద్యార్థుల్లో మొత్తం 62.83 శాతం మందికి అపార్ గుర్తింపు నంబరును జారీ చేయగా మొదటి స్థానంలో జగిత్యాల జిల్లా ఉంది. ఐదవ స్థానంలో నిజామాబాద్ జిల్లా నిలిచినట్లు డీఈవో అశోక్ తెలిపారు. అపార్ మోదులో సమస్యలను పరిశీలించి త్వరలోనే మొదటి స్థానంలో నిలుపుతామని డీఈఓ అన్నారు.

# జిల్లా పరిషత్ పాఠశాలలో శ్రీ మహాత్మ జ్యోతి రావు పూలే గారి జయంతి

నారాయణపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11 ( నిజం చెప్పుతాం)జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ లో శుక్రవారం మహాత్మ జ్యోతి రావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా జయంతి నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి మాట్లాడుతూఅతను అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసాడు. 1873 సెప్టెంబరు 24న, పూలే తన అనుచరులతో కలిసి, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికిసత్యశోధక్ సమాజ్(సొసైటీ ఆఫ్ సీకర్స్ ఆఫ్ ట్రూత్) ను ఏర్పాటు చేశాడు అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన ఈ సంఘంలో అన్ని మతాలు, కులాల ప్రజలు కూడా చేరవచ్చు. అతను, అతని భార్యసావిత్రిబాయి పులేభారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులు. అతను మహిళలకు, తక్కువ కుల ప్రజలకు విద్యను అందించే ప్రయత్నాలకు ప్రసిద్ధి చెందాడు. పులే బాలికల కోసం మొదటి పాఠశాలను 1848లోపూణేలో ప్రారంభించాడు. అతను వితంతువుల కోసం ఒక గృహాన్ని కూడా స్థాపించాడు. భారతదేశ బాలికల కోసం ఒక పాఠశాల ప్రారంభించిన మొట్టమొదటి స్థానిక భారతీయులలో ఈ జంట ఉన్నారు. అని



తెలియజేశారు కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విజయ మధుసూదన్ రావు భాను ప్రకాష్ లక్ష్మణ్ నరసింహ నిర్మల శిరీష శ్రీదేవి రఘురాం రెడ్డి సాయికుమార్ మాణిక్యప్ప వెంకటేష మరియు బీడీ శిక్షణ పొందేటువంటి విద్యార్థులు పాల్గొన్నారు

# సీపీఎం కార్యదర్శి జాన్ వెస్లీ మద్దతు కోరిన ఎమ్మెల్సీ కవిత



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 11 (నిజం చెప్పుతాం):– అసెంబ్లీ ఆవరణలో పూలే విగ్రహం ఏర్పాటుకు ఎమ్మెల్సీ కవిత సీపీఎం కార్యదర్శి జాన్ వెస్లీ మద్దతు కోరారు. శుక్రవారం ఆయన్ను కలిసి బహుజనుల సాధికారతకు ప్రతీకగా పూలే విగ్రహాన్ని అసెంబ్లీ ఆవరణలో ప్రతిష్ఠించాలని కోరారు. విగ్రహాన్ని ఏర్పాటు సాధనకై అనేక కార్యక్రమాలు చేపట్టి ప్రజల మద్దతు కూడగట్టామని, రిజర్వేషన్లకు 50 శాతం పరిమితి అడ్డంకి తొలగిపోయిందని పేర్కొన్నారు.

# నిజామాబాద్: జ్యోతిబా పూలేకు కలెక్టర్ నివాళులు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 11 (నిజం చెప్పుతాం):– జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా నిజామాబాద్లోని వినాయక్ నగర్లో ఉన్న జ్యోతిబా పూలే విగ్రహానికి కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, ఉర్దూ అకాడమీ ఛైర్మన్ తాహర్ బిన్ హందాన్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పూలే ఆశయాలను సాధించాలని, ఆయన సూచించిన దారిలో ముందుకెళ్లాలని యువతకు సూచించారు.

# ఏఎస్పీ సార్.. నాకు ప్రాణహాని ఉంది.. రక్షణ కల్పించండి..!

## వేడుకుంటున్న గిరిజన మహిళ..చిడెం రాధ..

చర్ల ఏప్రిల్ 11( నిజం చెప్పుతాం) ఏఎస్పి సార్ నాకు ప్రాణహాని ఉంది నాకు రక్షణ కల్పించండి అంటూ ఓ గిరిజన మహిళ వేడుకొంటోంది. మండలంలోని మామిడిగూడెం గ్రామానికి చెందిన. చిడెం రాధా భద్రాచలం ఏఎస్పి అంకిత్ కుమార్ ను వేడుకొంది స్పందించిన ఆయన చర్ల పోలీస్ అధికారులను ఆదేశించారు. చిడెం రాధా శుక్రవారం పోలీస్ అధికారులను కలి ఫిర్యాదు చేశారు నేను సత్యనారాయణపురం పిహెచ్సిలో ఆశా వర్కర్ గా పనిచేస్తున్నానని. నా ఆరోగ్య నిమిత్తం మెడిసిన్ కొరకు చర్ల బస్టాండ్ సమీప మెడికల్ షాప్ కు వచ్చి మెడిసిన్ కొంటానని మిడికల్ షాపు యజమాని మంద రమేష్ మెడిసిన్ కు వెళ్లినప్పుడల్లా నా చేతులు తాకుతూ నన్ను చాలాసార్లు అసభ్యకరమైన పదజాలంతో మాట్లాడగా. నేను చాలాసార్లు గట్టిగా మందలించాను అది లెక్కచేయకుండా నన్ను హేళన చేస్తూ మాట్లాడాడు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాను. పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న ఎండి పాషా రమేష్ వాళ్ళ కుటుంబానికి అండగా నిలిచి నాకు మాయమాటలు చెప్పి ఈ కేసును రాజీపరిచాడు ఆయన మాటలు నమ్మి నేను రాజీ పడ్డాను. అది మనసులో పెట్టుకుని సత్యనారాయణపురం ఆసుపత్రిలో డెలివరీ కేసు ఉండగా నేను వెళ్ళాను. రాత్రి 8. 30 గంటల సమయంలో మంద రమేష్ ఆయన భార్య కంగాల ఉమారాణి మరో ఇద్దరితో నాపై దాడి చేశారు. నాకు వీరి వల్ల ప్రాణహాని ఉన్నది. దీనికి



సూత్రధారి ఎండి పాషా ఆ కుటుంబానికి అండగా ఉన్నాడు ఆయన వల్లే వారు రెచ్చిపోయి నాపై దాడికి పాల్పడ్డారు. నాకు వారితో ప్రాణహాని ఉంది రక్షణ కల్పించాలని వారిపై ఎస్సీ అట్రాసిట్ కేస్ నమోదు చేయాలని భద్రాచలం ఏఎస్పి అంకిత్ కుమార్ ను వేడుకోగా స్పందించిన ఆయన స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై నర్సిరెడ్డికి ఫిర్యాదు ఇచ్చారు . నాకు న్యాయం చేయాలని ఆ గిరిజన మహిళ వేడుకుంటుంది.

# సామాజిక విప్లవ లో ముందుండేవాడు పూలే..




## -మహాత్మా జ్యోతిరావు పూలే 198 వ జయంతి. వేడుకలు

బొనకల్ ఏప్రిల్ 11 (నిజం చెప్పుతాం) జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలు బోనకల్ తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు ముందుగా ఆయన చిత్రపటానికి తహసీల్దార్ పున్నం చందర్ పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంధకార సమాజానికి వెలుగు దారి చూపిన సామాజిక విప్లవకారుడు పూలే అన్నారు.ఆధిపత్య కులాల ప్రజలు, ప్రచారంచేసే ధర్మంలో ఉన్నది, తమ దోపిడి, అణచివేతలను 'కొనసాగించాలన్న స్వార్థం, మెజారిటీ పీడిత కులాల ప్రజలపై జరిగే అన్యాయాన్ని కొనసాగించాలన్న లక్ష్యం తప్ప మరొకటి లేవన్న సత్యాన్ని, జ్యోతి రావ్ పూలే గుర్తించాడని, ప్రజలు కోరిన సమాజాన్నిపూలే నిర్మించాడు అన్నారు.పెట్టుబడిదారి వ్యవస్థలో ఆర్థికదోపిడి, సమాజంలో కొనసాగుతున్న వివక్షత, అణచివేతలకు వ్యతిరేకంగా చేయాల్సిన సమాంతర పోరాటాల గురించి, సామాజిక విప్లవకారుల నుండి, సామాజిక ఉద్యమకారులు నేర్చుకోవాల్సింది చాలా ఉంది. భిన్న వ్యవస్థల్ని దాటుకుంటు వేలాది సంవత్సరాల పాటుగా కొనసాగుతున్న కులపరమైన అణచివేతలు, వివక్షలను, పురుషాధిపత్యాన్ని అర్థం చేసుకునేందుకు పునాది వేశారన్నారు,

సమాజం సృష్టించిన అనేక అవరోధాల్ని, అడ్డంకుల్ని దాటుకుంటు పోరాటాలు కొనసాగించిన, జ్యోతి రావ్ పూలే, సావిత్రి బాయ్ పూలే, అంబేద్కర్, పెరియార్ లాంటి సామాజిక విప్లవకారులు చేసిన పోరాటాల నుండి మనం స్ఫూర్తి పొందాల్సింది నేర్చుకోవాల్సింది చాలా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిధావర్ శాలిని, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు,

# వక్ఫ్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలి

**- వాక్ఫ్ బిల్ కు జిల్లాలో వ్యతిరేక నిరసన సెగలు.**

**- కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్ ఖాన్**

భద్రాచలం ఏప్రిల్ 11 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:వక్ఫ్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని కోరుతూ శుక్రవారం నమాజ్ అనంతరం సారపాక పట్టణంలోని మస్జీద్ ఎ దావత్ పెద్ద మసీదులో ముస్లింలు నిరసన తెలిపారు.ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో యువత చేతికి నల్లబ్యాడ్జిలు ధరించి, మస్జిద్ నుంచి మెయిన్ రోడ్డు వరకు ప్లకార్డులతో నిరసన ర్యాలీలు నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. తెలిపారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ ఖాన్ మాట్లాడుతూ దేశ రాష్ట్రంలో ఉన్నటువంటి ముస్లింలు ప్రజాస్వామ్యవాదులు, లౌకికవాదులు, రాజ్యాంగ వాదులు కుల మతాలకు అతీతంగా రాజ్యాంగ విరుద్ధమైనటువంటి బిల్లును ఎదురుకోవటానికి దీన్ని రద్దు చేసే




వరకు కూడా పోరాటానికి సిద్ధపడటం జరుగుతుంది.వక్ఫ్ సవరణబిల్లునుఉపసంహరించుకోవాలని,కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన నల్ల చట్టాలను వెనక్కి తీసుకొనే వరకు శాంతియుతంగా నిరసన కార్యక్రమాలుతెలుపుతామన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు మస్జిద్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఫలించిన స్వప్నం దాతల సహకారంతో ఆంజనేయ స్వామి గుడి పనులు పూర్తి ...

**- కాకర్ల ఆంజనేయస్వామి గుడి చైర్మన్ అప్పారావు**

**- నిర్మించబడి ఉన్న గుడి స్థలము మరియు రెండు ఎకరముల భూమిని స్వామివారికి దానంగా ఇచ్చిన (గుండెపుడి దొర) దాత ఉ మామహేశ్వరరావు**

ఏప్రిల్ 11 (నిజం చెపుతాం న్యూస్): గోగుల వెంకటేశ్వర్లుభద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని జూలూరుపాడు మండలం కాకర్ల గ్రామంలో కొలువై ఉన్న అభయ ఆంజనేయ స్వామి దేవాలయం చరిత్ర ఒక్కసారి పరిశీలించినట్లయితే సుమారుగా 1965 - 66 వ సంవత్సరాలలో చావా రామయ్య అను హనుమంతుని భక్తుడు చిన్న పందిరి వేసి స్వామి వారి గుడి తయారు చేసి పూజా కార్యక్రమాలు చేసేవారు ఆ తర్వాత చలువాది రామయ్య నంగునూరు వెంకటేశ్వర్లు అనువార్లు షావుకార్లు కాబట్టి వ్యాపారాలు చేస్తూ ఉండేవారు ఆ రోజుల్లో సీఎం జలగం వెంగళరావు ఉన్న రోజుల్లో దేవాలయ దేవాదాయ శాఖ నుండి సుమారు ఒక 10,000 (పది వేల)రూపాయలు గుడి కట్టించుకొనుటకు వీరిద్దరి ద్వారా కాకర్ల శ్రీ భక్తాంజనేయ స్వామి గుడి నిర్మాణం కోసం ఇవ్వడమైనది వాటితోపాటు గ్రామంలోని కొందరు దాతలు మరియు వేరే గ్రామాలలోని దాతల ద్వారా చంధాలు స్వీకరించి స్వామివారి గుడిని నిర్మించడం అయినది ఆ రోజుల్లోనే చల్లా నారాయణ అనుభక్తుడు స్వామివారి భజనలు చేసేవారు శ్రీరామనవమికి స్వామివారి కల్యాణము నిర్వహించేవారు తరువాత ఉడత మోహన్ రావు వెంకటేశ్వర్లు అనుభక్తులు స్వామివారి కార్యక్రమాలు సుమారు 25 నుండి 30 సంవత్సరాలు వారి ఆధ్వర్యంలో స్వామివారి కార్యక్రమాలు నిర్వహించటం జరిగినది కాకర్ల ట్రగామంలో గత సంవత్సర కాలంగా కళ్యాణం అప్పారావు స్వామివారి యువ భక్తుడు గుడికి సంబంధించిన పెండింగ్ పనులు అన్నిటిని తను తనతోపాటు కొంతమంది యువకులను కలుపుకొని వారిద్వారా స్వామి గుడికి సంబంధించిన అన్ని పెండింగ్ పనులను పూర్తి చేయుటకు నడుం బిగించి తన భక్తి మాటల ద్వారా చందాలు వసూలు చేసి స్వామివారి గుడి సంపూర్ణ నిర్మాణానికి తన వంతు కర్తవ్యాన్ని నెరవేర్చినాడు కాకర్ల ఆంజనేయ స్వామి వారి గుడి నిర్వాహణ ఖర్చులకోసం గతంలోని గుండెపుడి దొరవారైన ఉమామహేశ్వరరావు సుమారుగా రెండు ఎకరముల భూమిని దానంగా ఇవ్వడమైనది దానితోపాటు గ్రామంలో ప్రస్తుతం నిర్మించబడి ఉన్న ఆంజనేయ స్వామి గుడికి స్థలాన్ని ఆయనే ఉ చితంగా ఆనాడు ఇవ్వడం జరిగినది ఈ సందర్భంగా అభయాంజనేయ స్వామి గుడి చైర్మన్ మాట్లాడుతూ ఎవరైనా మనల్ని తిట్టినా పొగిడినా నిందించిన కాలమే వారి కార్యానుసారం వారికి సమాధానం చెబుతుంది పరుల మేలు కోసం చేసిన పని ఎంత చిన్నదైనా పెద్దదైన అది మనలోని శక్తిని మేల్కొల్పుతుంది సహాయాన్ని చేయాలి అని అనుకుంటేనే హృదయం ఎంతో ఉల్లాసంగా తయారవుతుంది శత్రువు కైనా ఎల్లప్పుడూ మంచే జరగాలని కోరుకోవాలి దీనివలన మనిషిలోని ఈర్ష ద్వేషం తొలగిపోయి ప్రేమ తత్వం అలవడుతుంది ఇతరులకు మంచి జరగాలని కోరుకుంటే కొంచెం ఆలస్యమైనా సరే తప్పకుండా మంచే జరుగుతుంది ఒకవేళ ఎవరికైనా చెడు సంభవిస్తే అది వారి కర్మఫలం తప్ప మనం చెడు జరగాలని కోరుకోవడం వలనకాదు ఇతరుల మంచిని కోరుకున్న వాడి బాగోగులు స్వయంగా పరమేశ్వరుడే చూసుకుంటాడు కాబట్టి అందరి మంచిని కోరుకుందాం ఏ ఒక్కరి జీవితం కూడా పుట్టుకతో పూలవనం కాదు అందరివి పడిలేసిన జీవితాలే ఒక చైతన్య జ్వాల తనలో ప్రవేశించినట్టు స్వప్నంలో కనిపించినది ఇన్ని సంవత్సరాల చరిత్ర కలిగిన స్వామివారి గుడి మాత్రమే ఉంది అవసరమైన నీటి సౌకర్యం బోరు బావి స్వామివారి ఎదురుగా ముఖ మండపము వెనుక వైపున మండపము ప్రహరీ గోడలు లేకుండా ఉన్నది గుండెపుడి దొరవారు స్వామివారి ధూప దీప నైవేద్యం ఖర్చుల కోసం రెండు ఎకరముల భూమిని దానంగా ఇవ్వడం జరిగినది భూమి కౌవులు ద్వారా వచ్చే నిధిని సీతారాముల కళ్యాణ ఖర్చులకు ఉ పయోగించేవారు కానీ గుడి అభివృద్ధి చేయాలన్న ఆలోచన గ్రామంలోని ఏ ఒక్కరికి రాలేదు కళ్యాణం అప్పారావు స్వామివారి యువ భక్తుడు అతనికి వచ్చిన ఆలోచనతో మరి కొంతమంది యువ భక్తులను కలుపుకొని స్వామివారి గుడికి సంబంధించిన పనులను పూర్తి చేయుటకు కంకణం కట్టుకొని





ఏడాదికాలంగా శ్రమించి భక్తుల నుండి చందాలు సేకరించి గుడికి సంబంధించిన పెండింగ్ పనులన్నిటిని పూర్తి చేసి ఆంజనేయస్వామి నిజమైన భక్తునిగా తన స్వామి భక్తిని చాటుకున్నాడు స్వామివారి ముందు ముఖపండపము వెనుక భాగంలో ఉన్న మండపము మరియు ప్రహరీ గోడను సహృదయులైన దైవభక్తి గల దాతల సహాయ సహకారాలతో అభివృద్ధి పరచడం జరిగినదప్రతి వ్యక్తిలో అంటే మనుషులలో స్వార్థం తాండవిస్తూ ఉంది నేను,నా పరివారం బాగుంటే చాలు ఇతరులు ఎలా ఉంటే నాకేంటి?అనే ధోరణిలో నేడు మనిషి జీవిస్తా ఉన్నాడునేటి సమాజంలో బంధాలు,బంధుత్వాలు, నైతిక విలువలు లేని సమాజంలో బతుకుతున్నాము మకిల పట్టిన అద్దంలో సూర్యకిరణాలు ఏ విధంగా మసకబారి కనిపిస్తాయో అలాగే మలినం పడిన మనిషి హృదయంతో భగవంతుడు ప్రకాశించడు కాబట్టి ప్రతి ఒక్కరూ హృదయ పవిత్రతను సాధించే ప్రయత్నం చేయాలిఏ మనిషి అయితే తనను నిందించిన శాంతంగా ఉండగలడు అతడే విజయాన్ని సునాయాసంగా పొందగలడు సంతోషం వస్తుందని ఆశతో నవ్వుతూ జీవిద్దాం ఇది చైర్మన్ అప్పారావు భక్తులకు ఇచ్చే సందేశం గుడి అభివృద్ధికి సహకరించిన దాతలకు నాతో పాటు ఉండి నాకు సహాయ సహకారాలు అందించిన నా తోటి భక్తులకు గ్రామ ప్రజలకు శ్రేయోభిలాషులకు మిత్రులకు దాతలకు అందరికీ నా యొక్క కృతజ్ఞతలు.

## ఉచితంగా తలసేమియా, సికిల్సెల్ ఎనిమియా వ్యాధి నిర్ధారణ పరీక్షలు ప్రారంభించిన జిల్లా కలెక్టర్



భద్రాచలం ఏప్రిల్ 11 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రక్తనిధి కేంద్రం-భద్రాచలంలో ఉచితంగా తలసేమియా, సికిల్సెల్ ఎనిమీయా వ్యాధి నిర్ధారణ పరీక్షలనునిర్వహించు కార్యక్రమమును జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ వారి కార్యాలయంలో ప్రారంభించినారు. తలసేమియా, సికిల్సెల్ ఎనిమీయా వ్యాధి రక్త హీనత పుట్టుకతో సంక్రమిస్తుందని, వారి చికిత్స కొరకు క్రమం తప్పకుండా వ్యాధి తీవ్రతను బట్టి నెలకు, రెండు రెలలకు, మూడు నెలలకు ఒక్కసారి చొప్పున వారికి రక్తం ఎక్కించి వారిని కాపాడాల్సి ఉంటుందని, ప్రజలందరూ, వైద్యులు ఈ అవకాశాన్ని ఉ పయోగించుకోవాలని కలెక్టర్ తెలిపినారు. పేద ప్రజలు, గిరిజనుల సంక్షేమం కొరకు 1800 వ్యాధి నిర్ధారణ కిట్స్ రూ.5లక్షల వ్యయంతో ఐటిసి పిఎస్పిడి సారపాక వారు అందించినారని, జిల్లా కలెక్టర్ వారిని అభినందించినారు.అదే విధంగా జిల్లాలో తలసేమియా,సికిల్సెల్ ఎనిమియా వ్యాధిగ్రస్తుల సంక్షేమం కొరకు రక్తదాన శిబిరములు నిర్వహిస్తామని తెలిపినారు.ఈ కర్యక్రమంలోడా.ఎస్.ఎల్.కాంతారావు మాట్లాడుతూ ఈ కార్యక్రమం నిర్వహణకు సహకరించిన జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపినారు. భద్రాచలంలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రక్తనిధి కేంద్రంలో ఉచితంగా తలసేమియా, సికిల్సెల్ ఎనిమియా వ్యాధి నిర్ధారణ పరీక్షలను ఎలక్ట్రోపర్సీస్ పద్ధతిలో నిర్వహిస్తామని, ప్రైవేట్ లేబరేటరీలలో రూ.2000లు పరీక్షలకు ఖర్చు అవుతుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరినారు. వ్యాధి నిర్ధారణ పరీక్షల కిట్స్ సమకూర్చినఐటిసి పిఎస్పిడి మిల్ యూనిట్ హెడ్ శైలేంద్రసింగ్, పి.శ్యామ్ కిరణ్ జనరల్ మేనేజర్, డి.చెంగల్రావు గార్లకు ఐఆర్సిఎస్ భద్రాచలం ధన్యవాదాలు తెలిపినారు.ఈ కార్యక్రమంలో జిల్లా కఆర్డినేటర్.డా.ఎస్.ఎల్.కాంతారావు,వై.సూర్యనారాయణ, జి. రాజారెడ్డి, వి.కామేశ్వరరావు, గోళ్ళ భూపతిరావు, జి.సంజీవరావు ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## -సామాజిక విప్లవకారుడు పూలేసిపిఎం

-మహాత్మా జ్యోతిరావు పూలే 198 వ జయంతి. వేడుకలు

చర్ల ఏప్రిల్ 11 (నిజం చెపుతాం) జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలు సిపిఎం పార్టీ కార్యాల శుక్రవారం ఘనంగా నిర్వహించారు ముందుగా ఆయన చిత్రపటానికి సిపిఎం జిల్లా కార్య దర్శి వర్గ సభ్యులు కే బ్రహ్మచారి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంధకార సమాజానికి వెలుగు దారి చూపిన సామాజిక విప్లవకారుడు పూలే అన్నారు.ఆధిపత్య కులాల ప్రజలు, ప్రచారంచేసే ధర్మంలో ఉన్నది, తమ దోపిడి, అణచివేతలను 'కొనసాగించాలన్న స్వార్థం, మెజారిటీ పీడిత కులాల ప్రజలపై జరిగే అన్యాయాన్ని కొనసాగించాలన్న లక్ష్యం తప్ప మరొకటి లేవన్న సత్యాన్ని, జ్యోతి రావ్ పూలే గుర్తించాడని కమ్యూనిస్టులకోరినసమలమాజాన్నిపూలేకోరుకున్నాడని అన్నారు. పెట్టుబడిదారి వ్యవస్థలో ఆర్థికదోపిడి, సమాజంలో కొనసాగుతున్న వివక్షత, అణచివేతలకు వ్యతిరేకంగా చేయాల్సిన సమాంతర పోరాటాల గురించి, సామాజిక విప్లవకారుల నుండి, కమ్యూనిస్ట్, విప్లవకారులు, సామాజిక ఉద్యమకారులు నేర్చుకోవాల్సింది చాలా ఉంది. ముఖ్యంగా కమ్యూనిస్టు, విప్లవకారులు, వ్యవస్థ మరియు సమాజం పరస్పరం సంబంధంలో ఉండి, బలంగా ప్రభావితం చేసుకుంటున్నప్పటికి, అవి రెండు స్వంత అస్థిత్వాలను కలిగి ఉన్నయన్న వాస్తవాన్ని గుర్తించాలి. భిన్న వ్యవస్థల్ని దాటుకుంటు వేలాది సంవత్సరాల పాటుగా కొనసాగుతున్న కులపరమైన అణచివేతలు, వివక్షలను, పురుషాధిపత్యాన్ని అర్థం చేసుకునేందుకు పునాది - ఉపరితలం చట్రం సరిపోదన్న వాస్తవాన్ని గుర్తించాలి. సామాజిక అణచివేతలకు, వివక్షతలకు వ్యతిరేకంగా చేసే పోరాటాలు, వ్యవస్థ వ్యతిరేక పోరాటాలను బలపరుస్తాయే గాని, నష్టం చేయవు అన్న స్పష్టతకు రావాలి. ఆర్థిక దోపిడికి వ్యతిరేకంగా జరిగే పోరాటాలు, సామాజిక అణచివేతలు, వివక్షతలకు వ్యతిరేకంగా జరిగే పోరాటాలు సమాతరంగా కొనసాగుతు, ఒకదానిని, మరొకటి బలోపేతం చేసుకుంటు ముందుకు వెళు తాయి అన్న వాస్తవాన్ని గుర్తించాలిసమాజం సృష్టించిన అనేక అవరోధాల్ని, అడ్డంకుల్ని దాటుకుంటు పోరాటాలు కొనసాగించిన, జ్యోతి రావ్ పూలే, సావిత్రి బాయ్ పూలే, అంబేద్కర్, పెరియార్ లాంటి సామాజిక విప్లవకారులు చేసిన పోరాటాల నుండి మనం స్ఫూర్తి పొందాల్సింది నేర్చుకోవాల్సింది చాలా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మచ్చ రామారావు మండల కమిటీ సభ్యులు పామర బాలాజీ పొడుపు గంటి సమ్మక్క ఉడుగుల చారు వాణి వరదల వరలక్ష్మి ఈ కార్యక్రమంలో మండల నాయకులు పాముల సాంబశివరావు శ్యామల కాంతయ్య శ్యామల వెంకటేశ్వర్లు కురసం రాంబాబు పాల్గొన్నారు

# జ్యోతి రావు పూలే ఆశయాలతో ముందుకు పోదాం

**- జ్యోతిరావు పూలే 1980 జయంతి వేడుకలు.. బిఎస్పీ**

**జయంతి వేడుకలు..బీఎస్పీ**



చర్ల ఏప్రిల్ 11 (నిజం చెపుతాం)చర్ల బీఎస్పీ పార్టీ కార్యాలయంలో గణంగా జ్యోతిరావు పూలే 198 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి భద్రాచలం నియోజక వర్గ ప్రధానకార్యదర్శి, చర్ల మండల పార్టీ ఇంచార్జ్ సామల ప్రవీణ్ మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ భారతమాత ముద్దుబిడ్డ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంటరానితనాన్ని రూపుమాపడానికి కృషి చేసిన సామాజిక సంస్కర్త మహిళ విద్య అభివృద్ధికి మార్గదర్శి నిత్య స్ఫూర్తి ప్రదాత మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు. ఏప్రిల్11, 1827లో జన్మించి,1890 లో మహాత్మ జ్యోతిరావు పూలే మరణించారని తెలిపారు. ఆనాటి కాలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, బహుజన ప్రజలను అగ్రవర్ణ ఆధిపత్య కులాల వారు మీరు చదువుకోడానికి వీలులేదని మీరు మాకు సేవకులుగా ఉండాల్సిందే అని బానిసలుగా కొనసాగాల్సిందే అని పెత్తందారితనాన్ని కొనసాగించేవారని తెలిపారు. అలాంటి ప్రమాదం పొంచి ఉన్న సమయంలో మహాత్మ జ్యోతిరావు పూలే గారు పూణే అనే ఒక గ్రామంలో బాలికల పాఠశాలను మొట్టమొదటిగా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అలా ఏర్పాటు చేసిన పాఠశాలకు దళిత బిడ్డలకు చదువు చెప్పడానికి ఎవరూ ముందుకు రాకపోతే తన భార్య సావిత్రిబాయి పూలే కు తానే స్వయంగా చదువు నేర్పి అణిచివేతకు గురిగాపడ్డ దళిత బిడ్డలకు విద్యను బోధించాలని చెప్పడం జరిగిందని అన్నారు. ఈ విధమైనటువంటి కులాన్ని నిర్మూలించాలంటే చదువు ఒక్కటే కారణమని నమ్మి ఆ మహాత్మా దంపతులు పిల్లలను కూడా కనకుండా త్యాగమూర్తులు అయ్యారని వారిని కొనియాడారు.అనంతరం చర్ల పార్టీ మండల అధ్యక్షులు కొండ కౌశిక్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే గారు కులానికి వ్యతిరేకంగా పోరాటం చేశారని దాని నిర్మూలనకై అహర్నిశలు కృషి చేశారని అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే లు చేసినా త్యాగాల ఫలితంగానే నేడు అణచివేయబడిన జాతులలోని ఎస్సీ ఎస్టీ బీసీ మత మైనారిటీల బిడ్డలు చదువుకొని మంచి ఈ మేరకు ఉన్నారని దానికి కారణం వీళ్ల త్యాగాల ఫలితమేనని గుర్తుచేశారు.మహనీయుల ఆశయాల సాధనకై నిరంతరం కృషి చేస్తామని వారి ఆశయాలను సాధిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ఉ పాధ్యక్షులు చెన్నం మోహన్, మండల ప్రధాన కార్యదర్శి ఏకుల వెంకటేశ్వర్లు, పార్టీ కార్యదర్శి నక్క సాంబయ్య, పార్టీ కోశాధికారి పంబి కుమారి, మండల నాయకులు నాగమణి, లక్ష్మీ,పున్నారావు,సూరమ్మ, లక్ష్మి, స్వామి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ (ఎస్ఎఫ్ఐ) 5వ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి.

**- ఎస్ఎఫ్ఐ 5వ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ**

భద్రాచలం ఏప్రిల్ 11 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ 5వ రాష్ట్ర మహాసభలు 2025 ఏప్రిల్ 25,26 ,27 తేదీల్లో ఖమ్మం నగరంలో జరుగుతున్నాయని మహాసభలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ సీనియర్ నాయకులు భూపేందర్ తెలిపారు. భద్రాచలం పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ,డిగ్రీ మరియు పీజీ కాలేజీ నందు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర 5వ మహాసభల పోస్టర్ జిల్లా ఉపాధ్యక్షులు కొప్పుల రవీందర్ అధ్యక్షతన పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ సీనియర్ నాయకులు భూపేందర్ హాజరై అనంతరం వారు మాట్లాడుతూ.రాష్ట్రంలో 10లక్షల సభ్యత్వంతో అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఎస్ఎఫ్ఐ ఉందని నిత్యం రంగ సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందని వారు తెలిపారు విద్యారంగంలో కార్పొరేటీకరణ, ప్రైవేటీకరణ, కేంద్రీకరణ, వ్యాపారికరణతో పాటు నూతన సంస్కరణ పేరుతో విద్యారంగంలో తీసుకు వస్తున్న విధానాలను వ్యతిరేకిస్తూ విద్యార్థులందరినీ ఐక్యం చేసి దేశవ్యాప్తంగా అనేక పోరాటాలు నడుపుతుందని వారన్నారు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విద్యార్థులకు విద్యను దూరం చేసేందుకు అధునాతన విద్యా విధానం పేరుతో నూతన విద్యా విధానం 20-20 తీసుకొచ్చిందని వారు తెలిపారు.నూతనంగా అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగాన్ని మరింత సంక్షోభంలోకి నెట్టే విధానాలు అమలు చేస్తుందని రాష్ట్రంలో పెండింగ్ స్కాలర్షిప్స్ ,ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్.చేశారు ,సంక్షేమ ,గురుకులవసతి గృహాలకు సొంత భవనాలు నిర్మించాలని పాఠశాలలకు మౌలిక సదుపాయాలు కల్పించి సమస్యల పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, కేవలం ,ఉద్యమాలు,పోరాటాలు మాత్రమే కాకుండా సేవా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తుందని భద్రాచలంలో వరదలు వచ్చిన సందర్భంలో విద్యార్థులకు అండగా నిలిచిన సంఘం ఏదైనా ఉంది అంటే అది కేవలం ఎస్ఎఫ్ఐ మాత్రమేనని, అలాగే కరోనా మహమ్మారి వచ్చిన సందర్భంలో కూడా ఐసోలేషన్ కేంద్రంలో సేవలు అందించామని, కరోనా బాధితులకు భోజనాల అందించి సేవా కార్యక్రమాలు నిర్వహించమన్నారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకు అనేక అంశాలపై అవగాహన సదస్సులు మహిళల రక్షణకై సదస్సులు, టాలెంట్ టెస్ట్ లు, రక్త శిబిరాలు శ్రమదానాలను, నిర్వహిస్తుందన్నారు. విద్యార్థుల్లో దేశభక్తి భావాలు పెంపు కోసం జాతీయ ఉద్యమ వీరుల జయంతులు , వర్ధంతులు సందర్భంగా సెమినార్లు బహుముఖ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, శ్రమ సంస్కృతిలో భాగంగా కార్మికుల ,వ్యవసాయ కార్మికుల, రైతాంగ పోరాటాలను పాల్గొంటూ వారికి మద్దతుగా



నిలుస్తుందని సమాజ అభివృద్ధికి ఆటంకంగా ఉన్న కులం పోవాలని కుల నిర్మూలన కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడుతుందన్నారు మతసామరస్యం, ప్రజాస్వామ్యం లాంటి రాజ్యాంగ విలువలకు ప్రాధాన్యత ఇస్తూ వాటి పరిరక్షణకై పోరాడుతుందన్నారు.రాష్ట్ర విద్యారంగా పరిరక్షణకు విద్యార్థి పోరాటాలకు దిక్సూచి కాస్తున్న ఎస్ఎఫ్ఐ 5వ రాష్ట్ర మహాసభలనువిద్యార్థులు ,మేధావులు సామాజికవేత్తలు అందరు కలిసి ఈ నెలలో జరిగే రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో గణేష్, రాజు, నవీన్, పల్లవి, నవ్య, దీప్తి, కళ్యాణి, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.